ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - కుప్పం
ఆగస్టు 2023

ప్రజలతో 'ప్రజాశక్తి'

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000వ దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోంఖులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో

2లో

అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు..!

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత

భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి. ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది.

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలతో 'ప్రజాశక్తి'

ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనులకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. మున్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

తిరుపతి ఎడిషన్

(బి.తులసీదాస్)

కుప్పం నియోజకవర్గ రాజకీయ ప్రస్థానం

ప్రజాశక్తి - కుప్పం: కుప్పం నియోజకవర్గంలో 1955వ సంవత్సరంలో రాంబ్రహ్మం ఎమ్మెల్యేగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున గెలవడం జరిగింది. అయితే ఆ హయాంలో బిజిఎంఎల్ (భారత్ ఎర్త్ మూవింగ్ లిమిటెడ్ సంస్థ) ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభు త్వం సన్నాహాలు చేసింది. అయితే అప్పటి శాసనసభ్యులు ఎక్కారణంగానూ దాన్ని కుప్పం రాకుండా చేశారన్న వదంతి ఉంది. అయితే అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఏపీ వజ్ర వేలు శెట్టి 1962లో ఈ సంస్థకు సంబంధించి పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగించినట్లు తెలుస్తోంది. అయితే ఇంత జరిగినా 1967-1972 సంవత్సర కాలపరిమితిలో ఇండిపెండెంట్గా విజయం సాధించిన డి వెంకటేశం రాష్ట్ర అసెంబ్లీలో అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్నా నిరుపేద కార్మికుల వ్యవస్థపై ఏనాడూ దష్టి సారించలేదనేది ప్రజల ఆవేదన. ఈ రాజకీయ నాయకులు 1955-1962 వ సంవత్సరం లో బిజిఎంఎల్ సంస్థ కుప్పంకు తీసుకొచ్చేందుకు కషి చేసి ఉంటే తప్పకుండా కుప్పంలో నెలకొల్పే వాళ్ళని, అదేగనక జరిగి ఉంటే తద్వారా నిరుద్యోగ సమస్య కుప్పం నియోజకవర్గంలో ఉండేది కాదని, నేటికీ 6వేల మంది పుష్పుల్ రైల్లో బెంగళూరు ప్రాంతానికి ఉపాధి కోసం వలస వెళ్లే అవకాశం ఉండేది కాదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

1978 -1983 వరకు దొరస్వామి నాయుడు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నుకోవడంతో ఆయన తన సొంత పంథాన రెస్కో కుప్పం రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ సొసైటీని ఏర్పాటు చేసి గ్రామీణ రైతులకు సరసమైన రేటుతో కరెంటును వ్యవసాయపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రైతు అభివద్ధి కోసం ఏర్పరచిన సంస్థ కావడంతో పాటు సుమారుగా 78 నుండి 80 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఆయన కార్యాచరణను నిర్వహించారు. అయితే 1982 వ సంవత్సరంలో నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని ఏర్పాటు చేసి ఎన్నికలకు ఆరు మాసాల కాలం రావడంతో 1983-1985 వ సంవత్సర కాలం వరకు రంగస్వామి నాయుడు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఈ కాలంలో పాలారు నది కుప్పం పలమనేరు రహదారిపై ముంచుకొస్తుండగా ఆ రహదారిపై ఒక వారధి నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించారు. అటుపిమ్మట 1989 వ సంవత్సరం ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి గెలవడం జరిగింది. అయితే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. దాంతో కుప్పం నియోజకవర్గాన్ని అభివద్ధి చేయాలన్న కత నిశ్చయంతో కుప్పంకు ఒక ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేశారు. డిపోను ఏర్పాటు చేస్తూ స్థలాన్ని ప్రభుత్వపరంగా ఎన్వాయర్ చేయడంతో పాటు నిర్మాణ కార్యక్రమాన్ని 1991 వ సంవత్సరంలో చేపట్టడం జరిగింది.

అటుపిమ్మట కుప్పం నియోజకవర్గాన్ని చంద్ర బాబు నాయుడు తన యొక్క ప్రస్థానాన్ని ప్రారంభిస్తూ 1989 వ సంవత్సరం నుండి గతంలో ఉన్న ఆర్థిక సామా జిక రాజకీయ వర్గాల అభివద్ధి కోసం నేటి వరకు ఆయన ప్రణాళిక బద్ధంగా విద్య వైద్యం ఆరోగ్యం పై దష్టి సారించి కుప్పం ప్రజలు 1989 వ సంవత్స రం వరకూ తిరుపతి చిత్తూరు తదిత ర ప్రాంతాల్లో ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ జూనియర్ కాలేజ్, చిత్తూరు లోని పీవీకేఎన్ తదితర కళాశాలల్లో చేరడం విధిలేని పరిస్థితిలో జరిగేదని అయితే ఈ పరిస్థితిని మార్చాలని కుప్పం నియోజకవర్గంలో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారక రామారావును కోరడంతో ఆయన భాషా ప్రయుక్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు పూనుకోవడం జరిగింది. అయితే ఈ విశ్వవిద్యాలయం అంతర్రాష్ట్ర సరిహద్దు కావడంతో ద్రవిడ సంగమం ఉన్న పేరును విశ్వవిద్యాలయంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక ఆంధ్ర కూడలిలో కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలోని యామి గాని పల్లి ప్రాంతంలో 282 ఎకరాల విస్తీర్ణంలో సుమారుగా అప్పట్లోనే రూ.200 కోట్లు వెచ్చించి విశ్వవిద్యాలయాన్ని తెలుగుదేశం అధినేత నందమూరి తారక రామారావు వ్యవస్థాపకులుగా ఏర్పాటు చేశారు. అయితే నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న 17 సంవత్సరాల్లో విశ్వవిద్యాలయా నికి కావలసిన నిధులను రాష్ట్రపరంగా ఏర్పాటు చేయడంతో కేరళ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు సైతం వారి రాష్ట్ర భాగానికి వచ్చిన కోట్లాది నిధులను వారు సమకూర్చడం జరిగింది. కుప్పం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తారు రోడ్లు గ్రామంలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామానికీ సంబంధించి తాగునీరు సాగునీరుతో పాటు మౌలిక వసతులైన డ్రైనేజ్, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, ప్రతి నిరుపేదకు గూడు కల్పించాలన్న నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ చంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ కాలనీలలో పేదలకు పక్కా గహాల కల్పన సంక్షేమ పథకంతో సుమారుగా కుప్పం నియోజకవర్గంలో 20 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది ఇన్ని సంక్షేమ పథకాలు జరిగినా 2019వ సంవత్సరం ఎన్నికల్లో 30, 722 ఓట్లు మెజారిటీనే రావడంతో ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు మనస్థాపానికి గురవడంతో ప్రణాళికాబద్ధంగా గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి లక్ష లక్ష్యం అన్న నినాదాన్ని తెరపైకి తీసుకురావడంతో పాటు ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో అన్ని మండలాలలో సైకిల్ యాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం, పార్టీ బలోపేతానికి మొదటగా ప్రారంభించిన కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబుకింది. దీంతోపాటు పలు సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పెట్టడం ఎన్నికల తరుణం సమీపించడంతో ప్రతి ఒక్క విభాగానికీ ప్రత్యేక బాధ్యతలు ప్రణాళికాబద్ధంగా నియమించడం జరిగింది. అయితే కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుత అధికార పార్టీ జిల్లా ఇన్చార్జ్ అయిన మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడును ఓడించే ప్రక్రియలు తనకు తెలిసిన రాజకీయ కుయుక్తులు ప్రదర్శిస్తూ ఇటీవల కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉన్నా ఓటర్లను డబ్బుతో ప్రలోభ పెట్టడంతో పాటు ఎన్నికల్లో నిలిచిన తెలుగుదేశం పార్టీ సమర్థనీయులను వారి వారి పంథాల్లో మున్సిపాలిటీ ఎన్నికలను స్థానికసంస్థల ఎన్నికలను చేజిక్కించుకోవడం జరిగిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే స్థానిక సంస్థలు మున్సిపాలిటీ ఎన్నికలు పక్కన పెడితే ఓటర్ల మనోభావం స్థానికంగా ఉన్న నాయకుల మీద వ్యతిరేకత తప్ప చంద్రబాబు నాయుడుపై కాదని, ఎమ్మెల్యే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు తప్ప వేరొకరికి తమ ఓటును వేసే ఉద్దేశం లేదన్నది స్థానికంగా ప్రజల్లో ఉన్న ఉద్దేశం అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

ప్రజాశక్తి తొలి సంపాదకుడు మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు మద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకు సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

బి.గోపాల్,
టి.డి.పి సీనియర్ నాయకులు
అగరం గ్రామం, గుడుపల్లి(మం)

ఎస్. సుబ్రమణి,
టి.డి.పి నియోజకవర్గ
ఎస్సీ సెల్ అధ్యక్షులు కుప్పం
గుడుపల్లి (మం)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
గుడుపల్లి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆర్. సోమశేఖర్,
టి.ఎ మరియు జె.ఇ (ఇన్‌ఛార్జి)
మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీపథకం
గుడుపల్లి (మం)

శతాబ్దాల పురాతన ఆలయం 'శ్రీ భేటరాయ'

బేటరాయ స్వామి దేవాలయానికి వచ్చిన అశేష భక్తులు

బేటరాయ స్వామి కొండ

ప్రజాశక్తి - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పరమసముద్రానికి ఆనుకొని ఉన్న కొండపై భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై వెలసి ఉన్న వైష్ణవ దేవాలయం శ్రీ భేటరాయ స్వామి చరిత్రలో క్రీస్తు పూర్వం 960 వ సంవత్సరాలకు మునుపే నెలకొని ఉన్నట్లు చరిత్ర పుటలు చెబుతున్నాయి. వంశపారంపర్య నిర్వాహకులు ప్రతాప్ స్వామి వారు చెప్పిన వివరాల్లోకి వెళితే...క్రీస్తు పూర్వము 960 సంవత్సరాలకు పూర్వమే మొహమ్మద్ ఘోరీ మైసూరు నుండి మదురై వెళుతూ తన అటవీ మార్గంలో ఉన్న హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. క్రీస్తు పూర్వము 990 వ సంవత్సరంలో ఈ భేటరాయ స్వామి ఆలయం పై మొహమ్మదీయులు దాడిచేసి పురాతన విగ్రహాలను ధ్వంసం చేశారు. ఆ తరువాత టిప్పుసుల్తాన్ సైతం సందర్శించిన ఆనవాళ్లు శిలాశాసనంలో ఉన్నాయి. క్రీస్తు పూర్వం 1000వ సంవత్సరంలో కంగుంది రాజులు కంబినాయిని సుబ్బరాయులు ద్వారా 1008 వ సంవత్సరంలో ఆలయాన్ని పునర్నిర్మించినట్లు దేవాలయ మహాద్వారంపై తేదీలతో సహా చెక్కబడి ఉన్నాయి. ఈ ఆలయానికి మౌలిక సదుపాయాలైన కరెంటు, తాగునీరు, బస్సు సౌకర్యం లేక దశాబ్దాల కాలంగా భక్తులు ఆలయానికి చేరుకో లేక పోయినా స్వామి వారి సంకల్పం, మహిమతో భక్తులు అనితర ప్రయాసతో ఆలయాన్ని చేరుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు .

శతాబ్దాల పురాతనమైన దేవాలయం 2016, జనవరి 1 వ తేదీన పూర్వ వైభవాన్ని ఆలయానికి తీసుకురావాలని కత నిశ్చయంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో టీటీడీ వారిచే వెంకటేశ్వర కల్యాణాన్ని జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంతో చుట్టుపక్కల మండలాలు, నియోజకవర్గ స్థాయిలో, పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తుల తాకిడి పెరగ సాగింది.

ప్రపంచంలోనే శ్రీ వేంకటేశ్వర స్వామి వారు బాణం విల్లు ధరించి భక్తులకు దర్శనమిచ్చే స్వామి వారి ప్రతిమ ఇంకా ఎక్కడ లేదని, ఆ స్వరూపం ఆధారంగానే భేటరాయస్వామి దేవస్థానంలో శ్రీ వేట వెంకటరమణ స్వామి గా కొలువు తీరి ఉన్నది.

ఈ స్వామివారికి భక్తాదులు ఆనవాయితీగా తలనీలాలు , నిలువు దోపిడి సమర్పించుకోవడం జరుగుతుందని ఈ ఆలయ ప్రాంగణంలో కాలభైరవ స్వామి ఆలయ రక్షకుడుగా కొలువై వ్యవహరించడం జరుగుతుందని,శివాలయాల్లో తప్ప కాలభైరవ స్వామి ఎక్కడా కనిపించడని వైష్ణవ క్షేత్రంలో ఆలయ రక్షకుడిగా వ్యవహరించడం ఈ దేవాలయంలో ప్రసిద్ధి అని వారు పేర్కొన్నారు. ఈ ఆలయానికి వెళ్లేందుకు కంగుంది రాజుల వారు కుప్పం నుండి ఏడు కిలోమీటర్లు వరకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, భేటారాయస్వామి కొండపై స్వామివారు వేటకు వచ్చినప్పుడు పాదం మోపిన ఆనవాళ్లు నేటికీ ఉన్నాయి. ఒక పాదం తమిళనాడు రాష్ట్రం యాదగిరి లోను రెండవ పాదం వేట స్వామి కొండమీద మోపిందని పేర్కొంటుంది. ఈ ఆలయానికి సంబంధించి తాళపత్ర గ్రంధాలు అనిపల్లి గ్రామ సర్పంచ్ పూర్వికులు భద్రపరిచి ఉన్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ దేవాలయం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న మద్రాసు రాష్ట్రంలో కష్ణగిరి, తిరుపత్తూరు, ధర్మపురి, కారి మంగళం, కావేరి పట్నం, బరుగూరు, ఎలకలనాథం,

250 ఎకరాల విస్తీర్ణమున్న దేవాలయ ప్రాంగణం

బేటరాయ స్వామి చరిత్ర తాళ పత్రాల గ్రంథాలు

తండ్రి బాటలో తనయుడు

సేవే పరమావధిగా 'బీఆర్‌డీ' కుటుంబం

ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ సురేష్ బాబు

ప్రజాశక్తి - కుప్పం: సేవే పరమావధిగా బిఆర్‌డి కుటుంబం సాగుతోంది.. రాజకీయంగా ప్రజల సహకారాన్ని తీసుకుంటూ వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళుతున్నారు. కుప్పం ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా ఎదిగే ప్రణాళికను 80 వ దశాబ్దంలోనే కార్యచరణ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1995 వ సంవత్సరంలో కుప్పం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు మొదటగా రాజ్యాంగబద్ధంగా నిర్వహించగా అప్పట్లో రామబ్రహ్మం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మొదట ఎమ్మెల్యేగా కుప్పం నియోజకవర్గం నుండి ఎన్నుకోబడ్డారు. అయితే ఆనాటి కాలంలో బిజిఎంఎల్ (భారత ఎర్త్ మూవింగ్ లిమిటెడ్ సంస్థ) ద్వారా కేంద్ర ప్రభుత్వం పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేసినా కారణం ఏదైనా రాజకీయ ఒత్తిళ్లతో కర్ణాటక రాష్ట్రమైన కుప్పంకు కూతవేటు దూరంలో ఉన్న కే జి ఎఫ్ కు ఆ పరిశ్రమ తరలిపోయింది. అటు పిమ్మట కమ్యూనిస్టు పార్టీ తరపున ఏ పి వజ్రవెలు శెట్టి, 1978 నుండి 1983 ఎన్నికల వరకు బిఆర్ దొరస్వామి నాయుడు గెలుపొందారు. ఈ క్రమంలో ప్రజల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని, రైతుల బాధలను గ్రహించి, ఆయనే స్వయంగా మోటుబారు రైతు కావడంతో కుప్పంకు విద్యుత్ సహకార సంస్థను తీసుకువచ్చి రైతులకు ఆనాటిలోనే రాయితీ ధరలకు విద్యుత్ అందజేసేందుకు సహకార సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సహకార సంస్థ వల్ల కేవలం రైతులు లాభపడి నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతకు సైతం జీవనోపాధి లభించింది. ఆయన నిరుద్యోగ నిర్మూలనకు, రైతుల కష్టాలను తీర్చేందుకు సంస్థ ద్వారా తాను రచించిన ప్రణాళికను కార్యాచరణలో పెడుతూ ఈ ప్రణాళికను మానస పుత్రిక అయిన కుప్పం విద్యుత్ సహకార సంస్థను ఏర్పాటు చేయడంలో విజయవంతమయ్యారు. అక్కడ ప్రారంభించిన ఆయన ప్రస్థానం ప్లీడరు ఉద్యోగాన్ని చేపట్టి న్యాయవ్యవస్థలో ప్రజలకు సమన్యాయాన్ని కల్పిస్తూ రాజ్యాంగబద్ధంగా ఓ రాజకీయ నాయకుడిగా, ఎమ్మెల్యేగా తన బాధ్యతను నిర్వహిస్తూనే ప్రజలకు, నిరుపేద రైతులకు, నిరుద్యోగులకు సంక్షేమాన్ని అందించాలన్న సదుద్దేశంతో ఆయన విద్యుత్ సహకార సంస్థను ఏర్పాటు చేయడంతో పాటు రైతుకు వ్యవసాయ సాగు కోసం ప్రధాన ఆసరాయన సాగునీటిని రైతులకు అందుబాటులో తెచ్చేందుకు చిన్న నీటి వనరులను ప్రాకతికంగా వినియోగించుకొని చెరువుల అనుసంధానంతో రైతుల కష్టాలను తీర్చాలని ఆనాటిలోనే సి బండపల్లి, చెరువు నుండి దేశినాయన పల్లి, సాకల కుప్పం చెరువులను నిర్మించి మరో 12 చెరువులకు రామకుప్పం వరకు సాగునీటిని అనుసంధానం చేసి వేలాది ఎకరాలకు సాగునీటిని అందించడంతో ఆనాటిలోనే నేడు ఆధునిక వ్యవసాయ ఆలోచనను అమలులోకి తెచ్చిన 80 వ శతకం నాటి అపర భగీరథుడుగా బిఆర్ దొరస్వామి నాయుడుకు కీర్తిని ప్రధానించింది,. కుప్పం ప్రజల అభివద్ధికి ప్రతినిత్యం శ్రమిస్తూ కలలుగన్న తన తండ్రి దొరస్వామి నాయుడు కలలను నిజం చేయాలన్న గొప్ప ఆశయంతో బి ఆర్ డి వారసుడు వత్తిరీత్యా వైద్యుడు అయిన డాక్టర్ సురేష్ బాబు రాజకీయాలలో అడుగుపెట్టారు. ఆయన వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలంలోనే తోటి విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని వారికి అండగా నిలుస్తూ నాయకత్వం వహించారు. వైద్య విద్య ముగిసిన తరువాత జూనియర్ వైద్యుల సమస్యల పరిష్కారానికి కషిచేసి వారి నాయకుడిగా ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి తన తండ్రి కలగన్న కుప్పం ప్రజలకు సేవలు అందించాలన్న సదుద్దేశంతో, వైద్యుడిగా ఎంతో విలాసవంతమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉన్న వాటిని వదులుకొని కుప్పంలో తన జీవితాన్ని ప్రారంభించారు. ఒకవైపు వైద్యుడిగా సేవలు అందిస్తూ మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి ప్రజల అభివద్ధికి ఎన్నో సేవలను అందించారు. అధికారం లేని కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కుప్పం రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కోసం సురేష్ బాబు చేసిన కషిని స్థానిక ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరు. తన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ సైతం చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చి గౌరవించడం జరిగింది. ఎంత చేసినా తన నియోజకవర్గంలోని పేద ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయగలిగినప్పుడే తన తండ్రి కలలను నిజం చేయగలను అన్న ఆలోచనలతో సురేష్ బాబు ప్రతినిత్యం సతమతమయ్యేవారు. తన తండ్రి తరువాత అంతటి ఆలోచనలు కలిగిన అధునాతన నాయకుడు, వర్తమాన కాలాన్ని దష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు కోసం కార్యాచరణ రూపొందించి, ముఖ్యంగా కుప్పం ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివద్ధి చేయాలన్న తపన జాతీయ తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడులో చూశారు. అలాంటి నాయకుడి వెంట నిలచి కుప్పం అభివద్ధికి కషిచేసి, తన తండ్రి కలలను నిజం చేయాలన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా తన పదవిని వదులుకుని, బాబు వెంట పని చేయదలచి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. కుప్పం నియోజకవర్గం లోనే బలమైన ప్రతిపక్ష నాయకుడు పార్టీలో చేరగానే, ఆయన సేవలను సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో పార్టీ అధినేత సురేష్ బాబుకు పార్టీ విస్తరణ కమిటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలను అప్పగించడం జరిగింది. తాను స్వీకరించిన పదవీ బాధ్యతలకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం కాకుండా పార్టీలో అతి కొద్ది కాలంలోనే నియోజకవర్గ పరిధిలోని పలు పార్టీలకు చెందిన ప్రముఖులకు, ప్రజలకు టిడిపి ఆశయాలను, ఉద్దేశాలను, సిద్ధాంతాలను తెలియపరుస్తూ టిడిపి వైపు ఆకర్షితులను చేస్తూ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కషి వర్ణనాతీతం. సురేష్ అన్న వెంట ఉంటే కుప్పం ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మిన ఎంతోమంది టిడిపిలో చేరి ఆయన వెంట నడవడానికి సిద్ధమయ్యారు.

సైకిల్ ర్యాలీలో..

తన తండ్రి నిర్మించిన దేశనాయని చెరువు వద్ద

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో
పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
ఎమ్. వెంకటేశ్వర్లు, డి.ఇ.ఇ
గ్రామీణ నీటిపారుదలా శాఖ
పుంగనూరు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజాపక్షపాతిగా వుంటూ ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని విలేకరులకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి - అభిమాని
పుంగనూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజాపక్షపాతిగా
వుంటూ ప్రజల హృదయంలో చెరిగిపోని
స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని విలేకరులకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎస్. సతేంద్ర శేఖర్,
మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్
కుప్పం.

పత్రికా రంగంలో వీరేశలింగం ఒరవడి..!

పత్రికారచనలోనూ వీరేశలింగానికి కొత్త ఒరవడే! వివేకవర్ధని పత్రిక ద్వారా అవినీతిపరులపై యుద్ధం సాగించి వారిని హడలెత్తించాడు. సంఘంలోని ఇతర దురాచారాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి పత్రికను ఆయుధంగా వాడుకున్నాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్టమొదటి వితంతు వివాహం చేశాడు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకు దారి తీసింది. పెళ్ళికి వెళ్ళినవాళ్ళందరినీ సమాజం నుంచి వెలి వేశారు. అయినా, పట్టువదలని వీరేశలింగం తరువాతి కాలంలో సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటం చిరస్మరణీయం, ఇప్పటికీ అనుసరణీయం. ఆయన కాలక్షేపం కోసం చేసిన రచన ఒక్కటీ లేదు. అన్నీ సంఘ సంస్కరణ, ఉద్ధరణ కోసమే!

తెలుగు నాట మూఢాచారాలు, కులమత భావబేధాలూ, కుతర్క కుహనా విలువలూ రాజ్యమేలుతున్న నాటి తరుణంలో–ప్రచండ భాస్కరుడిలా ప్రభవించాడు వీరేశలింగం. పుట్టటమే సంఘసంస్కరణ కోసం పుట్టాడా అన్నట్టు జీవితమంతా ఆ దిశగా అవిరళమైన, అసామాన్యమైన కృషి చేశాడు. ఎవరు నిరసించినా, ఎందరు అవహేళన చేసినా పట్టించుకోలేదు. తాను చేస్తున్నది సమాజానికి మేలు చేసేదని బలంగా నమ్మాడు. అదిలింపులకు, బెదిరింపులు తలవొంచలేదు. అసలు సిసలు కార్యవాదిగా ముందుకు దూసుకుపోయాడు. దెయ్యాలు లేవని నిరూపిం చటం కోసం బాల్యంలోనే శ్మశానాన్ని సందర్శించిన గుండెధైర్యం తనది. పుస్తకం కొనేంత డబ్బు చేతిలో లేనప్పుడు– పూర్తి సొమ్ము సమకూరేదాకా దుకాణంలోనే కూచొని వసు చరిత్రను చదివిన జిజ్ఞాస తనది. జీవితాంతం అదే ఒరవడి.

వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో ఏట బడిలో చేరి, బాల రామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం వంటివి నేర్చుకున్నాడు. పన్నెండో ఏట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుంచి అన్ని తరగతుల్లో ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో ఏట ఎనిమిదేళ్ల రాజ్యలక్ష్మమ్మతో బాల్యవివాహం జరిగింది. పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేశాడు. చదువుకునే రోజుల్లో కేశవ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు వంటి వాటి వల్ల ప్రయోజనం లేదని, దయ్యాలు, భూతాలు వంటివి లేనేలేవని చిన్నప్పుడే బలంగా నమ్మేవాడు.

1867లో పెదనాన్న మరణంతో ప్రభుత్వోద్యోగంలో చేరాలని ప్రయత్నించాడు. కానీ లంచం ఇవ్వనిదే ఉద్యోగం రాదని తెలిసి, ఆ ప్రయత్నం విరమించాడు. కొన్నాళ్లు న్యాయవాద వృత్తి ఆసక్తి చూపినా, అందులోనూ అవినీతి, అబద్ధాలూ ప్రబలంగా ఉన్నాయని భావించి, అదీ మానుకున్నాడు. ఆఖరికి బోధనా వృత్తిని స్వీకరించాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చేయడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని పత్రికను ప్రారంభించాడు. 'సంఘంలోని అవకతవకలను ఎత్తిచూపడం, దురాచారాల నిర్మూలన, ప్రభుత్వ వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని ఎత్తిచూపి, అవినీతిపరులను సంఘం ముందు పెట్టడం' లక్ష్యాలుగా పత్రిక నడిపాడు. ఎంతోమంది అవినీతిపరుల బాగోతాలను సోదాహరణంగా బయటపెట్టి, ఇన్వెస్టిగేషన్ జర్నలిజానికి కూడా ఆయనే తొలి అడుగు వేశాడు. తరువాత హాస్య సంజీవిని అనే హాస్య పత్రికను ప్రారంభించాడు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని ఈ పత్రికలోనే ప్రచురించాడు. కందుకూరి ఇటు సంఘ సంస్కరణకు, అటు సాహిత్య సృజనకూ సమ ప్రాధాన్యం ఇచ్చి, ఎంతో సేవ చేశారు. అనేకనేక రంగాల్లో ఆయన ప్రజ్ఞాశాలి, కార్యవాది. అందుకనే తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా పేరొందాడు. చెప్పటం కన్నా చేయటమే పనిగా పెట్టుకున్న మహా మనీషి ఆయన. స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు. అన్ని కులాల పిల్లలూ ఒకేచోట కూర్చొని విద్యాభ్యాసం చేసే మార్పుకు శ్రీకారం చుట్టాడు. అంటరాని కులాలుగా సమాజం దూరం పెట్టిన వారికి చదువు చెప్పడంతో పాటు పలకాబలపం, పుస్తకాలూ సమకూర్చారు. అప్పటి సమాజంలో బాలికలకు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేస్తే– వారు కాపురాలకు పోకముందే భర్తలు మరణిస్తే– వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. వారికి మరొక వివాహం నిషిద్ధం. అది దురాచారమని చెప్పటమే కాదు; ఎన్నో సాహసాలకు తెగించి, విమర్శలకు తలొగ్గి వితంతు పునర్వివాహాలకు పూనుకున్నాడు వీరేశలింగం. తొలుత ఆయన వెంట నడిచిన మిత్రులు అనేకమంది తరువాత తప్పుకున్నారు. అప్పటి కుల కట్టుబాట్లకు జడిచి, వెనక్కు మళ్లారు. అయినా, వీరేశలింగం వెనుదిరిగి చూడలేదు. కుల బహిష్కరణను ఎదుర్కొన్నాడు. సామాజిక వెలిని బేఖాతరు చేశాడు. వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే దుష్ప్రచారం ఎంత చేసినా చలించలేదు. ఒకానొక దశలో వితంతు పునర్వివాహాలు చేస్తున్నప్పుడు– ఊళ్లో అందరూ సహాయ నిరాకరణ చేసినా– పనులన్నీ ఆయనా, ఆయన జీవసహచరి రాజ్యలక్ష్మమ్మ చక్కబెట్టారు. గోదావరి నది నుంచి నీళ్ల మోసి వీరేశలింగం సదాశయాన్ని నెరవేర్చటంలో రాజ్యలక్ష్మమ్మ అడుగడుగునా తోడుగా నిలిచారు.

ఆంధ్రదేశంలో ఆయనే బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజసేవ కోసం 1905లో హితకారిణి సమాజం నెలకొల్పి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశాడు. తెలుగు పండితుడిగా 25 ఏళ్ల పాటు పాటు రాజమండ్రిలో, ఐదేళ్ల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పనిచేశాడు. 130కి పైగా గ్రంథాలు రాశాడు. అనేక సాహిత్య ప్రక్రియలకు ఆయనే ఆద్యుడు. తొలి తెలుగు నవల రాజశేఖర చరిత్రను రాశాడు. అప్పటివరకూ కథల్లో దేవుడో, రాజాధిరాజులో కథానాయకులైతే – రాజశేఖర చరిత్రలో సామాన్యుడే కథానాయకుడు. ప్రహసనాలు పేరిట సమాజంలో మూఢాచారాలను, దురాచారాల ను దుయ్యబట్టారు. తన రచనలతో ఛాందసవాదుల వాదనలను పూర్వపక్షం చేస్తూ, ఆధునిక ఆలోచనాపరుల్లో చైతన్యం నింపారు. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. పిల్లల కోసం వాచకాలు తయారు చేశాడు. ఆయన వెలువరించిన ఆంధ్ర కవుల చరిత్ర ప్రత్యేక ఖ్యాతి గడించింది. ఆయన ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉన్నా– ఎక్కడా ఏ విషయంలోనూ జాప్యం చేసి ఎరగడు. పగటివేళ సంఘ సంస్కరణ, రాత్రుళు గ్రంథరచన చేసేవాడు.

సమాజం మార్పు కోరే ప్రతి ఒక్కరికీ వీరేశలింగం జీవితం ఒక పాఠ్యపుస్తకం. ఉన్న సమాజాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు యథాతథవాదులు, స్వార్థపరులూ అనేక రూపాల్లో ఆటంకాలు కల్పిస్తారు. అపప్రథలకు గురి చేస్తారు. అయినా, లక్ష్యపెట్టకముందుకు వెళ్లటమే– కార్యశీలుర లక్షణం. అదే వీరేశలింగం జీవిత సందేశం.

- సాహితి

చిగురుగుంట గనులకు మోక్షం ఎప్పుడో...?

రెండు దశాబ్ధాల క్రితం 1500 మందికి

ఉపాధి కల్పించిన గనులు

నిరీక్షిస్తున్న చుట్టుపక్కల గ్రామస్థులు

ప్రజాశక్తి- గుడిపల్లి

మండలంలోని చిగురుగుంటలో దాగి ఉన్న బంగారు ఖనిజాన్ని వెలికితీస్తూ 20ఏళ్ల పాటు నిర్విరామంగా కొనసాగుతూ దేశంలోనే బంగారు గనులకు ప్రసిద్ధిగాంచిన ఈప్రదేశం ప్రస్తుతం వెలవెలపోతుంది. రెండు దశాబ్దాల క్రితం సుమారు 1500 మందికి ఉపాధి కల్పిస్తూ బిజీఎంఎల్ అనే సంస్థ ఈపనిని సాగించేది అప్పట్లో ఎందుకో ఈసంస్థ మూతపడిపోవడంతో దీంతో సుమారు 1500 మంది ఉపాధిని కోల్పోయారు. వీరికి రావాల్సిన బకాయిలు వేతనాలు సైతం రాకపోవడంతో అప్పట్లో వీరు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని స్థానికులు చెబుతున్నారు.

కార్మికుల కోసం నిర్మించిన ఆస్పత్రి

మూతపడిన చిగురుకుంట ప్రధాన గని ముఖద్వారం

మూతపడ్డ గనులను కేంద్ర ప్రభుత్వం పదేళ్ల తర్వాత ఇక్కడ బంగారం కోసం అన్వేషించాలని జియో మైసూర్‌కు చెందిన సంస్థ 2011సంవత్సరంలో ఆదేశించింది. ఈసంస్థ మల్లప్పకొండ, చిగురుగుంట, బిసానతంలో 19 కిలోమీటర్లు మేర పరిశోధనలు చేసి 263హెక్టార్లను ఎంపిక చేసింది. 150 బోర్లు డ్రిల్‌వేసి బంగారం లభ్యతపై అన్వేషణ చేపట్టింది. ఇక్కడ దొరికిన సల్ఫేట్ మట్టిని బెంగళూరుకు తరలించి ల్యాబ్‌లో పరీక్షించారు. ఈ పరీక్షల్లో చిగురుగుంట, బిసానతం ప్రాంతాల్లో ఇంకా బంగారం ఉన్నట్లు ఉన్నత అధికారులకు నిర్ధారణకు వచ్చి ఆనివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందజేశారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ గనులను ప్రారంభిస్తే స్థానికులకు ఉపాధితో పాటు పంచాయతీలకు ఆదాయం రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా సుమారు ప్రస్తుత పరిస్థితుల్లో 3,000 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించవచ్చని వారు తెలుపుతున్నారు

అదేవిధంగా ఈ గనులు ఉన్న ప్రాంతంలో కోట్లాది రూపాయలు విలువచేసే సామాగ్రిని కూడా వినియోగంలోకి తీసుకొని రావచ్చునని ఇప్పటికీ ఈ కోట్లు విలువలు చేసే సామాగ్రి ప్రదేశాల్లో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి పరిరక్షిస్తున్నారు. 263 హెక్టార్లలో విస్తరించిన చిగురుగుంట గనుల్లో ఇప్పటికీ 18లక్షల టన్నుల బంగారం ముడిసరుకు ఉండవచ్చునని ఎన్ఎండిసి అధికారుల అంచనా. ఒక టన్ను ముడిపదార్థం నుంచి 5.5గ్రాముల బంగారం లభిస్తుందని మొత్తం ఎనిమిది పాయింట్ ఐదు టన్నుల బంగారం ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు.



2011లో జియో పరీక్షల కోసం తవ్విన సొరంగం

అందం.. ఆరోగ్యం.. పెరటి మొక్కల పెంపకం

విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన జీవనం కోసం గ్రామీణులు అధికంగా నేడు పట్టణాలకు వలసలు పోతున్నారు. దీంతోపట్టణాల జనాభా రోజు రోజుకి పెరిగిపోతూ పట్టణాలపై ఒత్తిడి పెరిగి ప్రజలు జీవనం కష్టమైపోతున్నది. ఉద్యోగం, ఉపాధి కోసం ఉరుకులు, పరుగుల రోజువారీ ప్రయాణం, జంకుఫుడ్స్, వాతావరణ కాలుష్యాలతో సర్దుకోవడం, పట్టణ జీవనంలో మామూలైపోయింది. ఈ రకమైన జీవనం వలన పట్టణ ప్రజలలో, అలసట మానసిక ఒత్తిళ్ళు, మానసిక రుగ్మతలు అనేక రకాలైన జీవనశైలి వ్యాధులు అధికమౌతున్నాయి. మరోవైపు ఇండ్లలో ఉండే పెద్దవారు, గృహిణులకు ఒంటరితనం సమస్యలు పట్టణాలలో అధికంగా ఉంటున్నది. ఈ సమస్యల నివారణకు వైద్య, ఆరోగ్యనిపుణులు పట్టణ ప్రజలకు వ్యాయామం, ఆరోగ్యమైన ఆహార అలవాట్లు, ఆహ్లాదంగా ఉండడం వంటివి సూచిస్తున్నారు. ఈ సూచలను ఆచరణలో పెట్టడానికి, నివాస ప్రాంతాలలో మొక్కల పెంపకం ఒక చక్కటి మార్గంగా చెప్పవచ్చును.

ఇండ్ల దగ్గర మొక్కలు పెంపకమనేది ఓ ఆరోగ్యకరమైన కళ. ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యుల అభిరుచి తగ్గట్టుగా మొక్కలను వివిధ కంటైనర్లలో పెంచి ఇంటిని కళాత్మకంగా, అందంగా ఉంచుకోవచ్చు. ఇంటిలో మొక్కల పెంపకంలో

కుటుంబ సభ్యులందరూ పాలుపంచుకోవడం వలన, కుటుంబసభ్యుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అందుకే ఒక చైనా తత్వవేత్త ఇలా అంటారు. "గంట పాటు ఆనందంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకో, రోజు పాటు ఆనందంగా ఉండాలంటే పెళ్ళి చేసుకో, జీవితాంతం ఆనందంగా ఉండాలంటే తోటమాలివికా"

ఇండ్ల దగ్గర మొక్కల పెంపకంతో లాభాలు

- ఇంటి దగ్గర మొక్కల పెంపకం వలన ఇంటికి అందం, హుందాతనం, విలువ గౌరవం పెరుగుతుంది.
- రోజువారీ జీవనంలో ఎదురయ్యే అలసట, చిరాకు, ఒత్తిళ్ళు, ఇంటిలోని మొక్కలను చూడడంతోనే మాయమై, ఉపశమనం, ప్రశాంతత లభిస్తుంది.
- ఇంటి దగ్గర మొక్కలు పెంచడంద్వారా, వాతావరణ కాలుష్యానికి కారణమైన, దుమ్ము, దూళి, విషవాయువులతో కూడిన పొగ తీవ్రత ఇంటిలో తగ్గుతుంది. ఎండ త్రీవత కూడా తగ్గి, ఇంటి ఆవరణ చల్లగా ఉంటుంది.
- మొక్కలను 'నేచర్స్ ఏర్ కండిషనర్స్' అని కూడా అనవచ్చు. ఈ మొక్కలు వాతావరణ ఉష్ణోగ్రతను సుమారు 25 నుండి 35 శాతం తగ్గించడానికి సాయపడతాయి. మొక్కలు నేలలోని నీటిని వేర్లద్వారా గ్రహించి, ఆకుల ద్వారా ఆవిరి రూపంలో వాతావరణంలోకి విడుదల చేస్తాయి. దీనివల్ల చుట్టూ ఉన్న వాతారణం చల్లబడుతుంది.
- మొక్కల ఆకులు ముదురురంగులో ఉండటం వల్ల ఇవి సూర్యకిరణాలను గ్రహిస్తాయి తప్ప, మళ్ళీ వీటిని వాతావరణంలోకి విడుదల చేయవు. కాబట్టి ఇంటిచుట్టూ ఎక్కువగా పచ్చిక బయల్లు, కిటికీలవైపు తీగలను అల్లించడం, వివిధ అలంకరణ పొద మొక్కలను పెంచటం వలన ఇంటిలోపల, ఇంటి చుట్టూ చల్లగా ఉంటుంది. ఇంటి చుట్టూ రెండు మూడు చెట్లు ఉన్నా ఇంటికి ఎంతో నీడను ఇస్తాయి.
- మొక్కల పెంపకం కోసం చేపట్టే రోజు వారి పనులైన; మొక్కలు నాటడం నీరు పోయడం, పోషణకు ఎరువులు వేయడం, శుభ్రం చేయడం వంటి పనులు శరీరానికి మంచి వ్యాయామం ఇస్తుంది.
- ఇంటిలో మొక్కల పెంపకం పనులలో నిమగ్నం కావడం, మొక్కలను పరిశీలించడం వలన ఇంటిలోని వృద్ధులకు, గృహిణులకు ఒంటరితనం పోయి సమయం ఆహ్లాదంగా గడుస్తుంది.
- ప్రతి రోజూ మొక్కలను చూస్తు గడపడం ద్వారా వృద్ధులలో సాధారణంగా ఎదురైయ్యే మతిమరుపు (అల్జమర్) చిత్తవైకల్యం (డిమెన్షియా) ఇతర మానసిక రుగ్మతలు దూరమై ఉపశమనం కలుగుతుంది.

మొక్కలను పెంచడం, వాటిని పరిశీలించడం ద్వారా అనేక రకాలైన జీవనశైలి వ్యాధులు, మానసిక సమస్యలు దూరమై, స్వాంతన కలుగుతుందని అనేక శాస్త్రీయ పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి.

- ఇంటి ఆవరణలో, ఇంటి లోపల మొక్కలు పెంచడం ద్వారా, ఇంటిలో నివశించే వారికి హానికల్గించే అనేక విష వాయువులను మొక్కలు తీసుకొని, స్వచ్ఛమైన, చల్లని గాలి, వాతావరణాన్ని ఇంటిలోని వారికి సమకూరుస్తాయి.
- ఇంటి ఆవరణలో ఇంటి మిద్దె పైన పూలు, కూరగాయ మొక్కలను పెంచడం ద్వారా, కుటుంబసభ్యులకు ఆరోగ్యకరమైన తాజా కూరగాయాలను, పూజకు, అలంకరణకు పూలను పొందవచ్చును.
- ఇంటిలో మొక్కల పెంపకంలో పిల్లలను భాగస్వామ్యం చేయడం ద్వారా, పిల్లలలో నిశిత పరిశీలన, సహనం, సహకారం, ఆత్మ విశ్వాసం, పనిపై గౌరవం పెరుగుతుంది. పిల్లలకు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ పై అధ్యయనం, వృక్షశాస్త్రంలో వివిధ అంశాలను నేరుగా పరిశీలించడానికి సహజ ప్రయోగశాలగా ఉపయోగపడుతుంది.
- ఇంటిలో మొక్కల పెంపకంలో, కుటుంబ సభ్యులందరూ భాగస్వామ్యం కావడం వలన, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అభిమానం, అనుబంధాలు పెరిగి పటిష్టంగా ఉంటాయి.

ఈ రకంగా ఇండ్లలో మొక్కలు పెంచడం ద్వారా, ఇల్లు అందంగా ఉండడమే కాకుండా, ఇంటిలో వాతావరణం, ఇంటిలోని వారి ఆరోగ్యం బాగుండి ఇంటిలోని వారందరూ సుఖశాంతులతో జీవించడానికి వీలుపడుతుంది.

- మెరుగు భాస్కరయ్య, ఏడీఏ
వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం-తిరుపతి
సెల్: 9701590192

చిరుధాన్యాలతో 'దీర్ఘాయుష్మాన్‌భవ'

శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయరంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించింది. ఫలితంగా పరిశ్రమలు, పట్టణాలు వడి వడిగా వృద్ధిచెందుతున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతున్నాయి. ఆధునికత పేరుతో అధిక తీపి, ఉప్పు, మసాలాలు నూనెతో తయారుచేసిన ఆహారపదార్థాలు సర్వ సాధారణమై పోతున్నాయి. పర్యవసానంగా స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, కేన్సర్, మానసిక రుగ్మతలు పెరిగిపోతున్నాయి. వీటి నివారణ ఖర్చుతో కూడుకుంది. ఈ వ్యాధుల బారి నుండి తప్పించుకోవడానికి డాక్టర్లు, నిపుణులు ప్రస్తుత ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సిఫార్సు చేస్తున్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వు పదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని ప్రోత్సహిస్తున్నారు.

కాని, నేడు వ్యవసాయంలోనూ వాణిజ్య పోకడలు ఎక్కువయ్యాయి. మార్కెట్ అవసరాలకు (డిమాండుకు) అనుగుణంగా పంటసాగు సరళి మారిపోతున్నాయి. సంప్రదాయంగా, వర్షాధార ప్రాంతాలలో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర మొదలైన చిరుధాన్యాల సాగు మరుగున పడిపోతున్నది. కాని నేడు వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు, ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు వర్షాధార ప్రాంతాలలో చిరుధాన్యాల సాగు ఆశాజనకంగాను, అత్యవసరంగాను కన్పిస్తున్నది.

కరువు ప్రాంతాల కల్ప తరువు- చిరుధాన్యాలు

చిరుధాన్యాల పంటలు లోతైన వేరు వ్యవస్థ కలిగి ఉండి, బెట్ట పరిస్థితులను బాగా తట్టుకొంటాయి. ఈ పంటల సాగుకు వరి, చెఱకు వంటి పంటల సాగుకు అవసరమయ్యే నీటిలో కేవలం 25-30 శాతం నీరు మాత్రం సరిపోతుంది. ఈ పంటల సాగుకు 250-400 మి.లీ. వర్షపాతం సరిపోతుంది. ఇది వేరుశనగ పంటకు అవసరమయ్యే 450-500 మీ.లీ. కంటే తక్కువే. కరువు, బెట్ట పరిస్థితులలో వేరుశెనగ వంటి పంటలు ఎండిపోయినా ఈ పంటలు బెట్ట పరిస్థితులను చాలావరకు తట్టుకొని, తిరిగి వర్షాలు పడినప్పుడు పుంజుకొని రైతుకు కొంత వరకు అదాయానిచ్చి ఆదుకొంటాయి. ఈ స్థితిలో రైతుకు ఆహార ధాన్యమే కాకుండా, పశువులకు మేతను ఈ పంటలు సమకూరుస్తాయి. అందుకే చిరుధాన్యాలను కరువు ప్రాంతాలకు కల్ప తరువులుగా చెప్పడం అతిశయోక్తి కాదేమో.

తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు

చిరుధాన్యాల పంటలు అతి తక్కువ వర్షపాతంతో లేక నీటి అవసరంతో, సమస్యాత్మక భూమిల్లోనూసులభంగా సాగు చేయవచ్చును. ఈ పంటల సాగుకు పెద్దగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం అవసరముండదు. గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులతో ఈ పంటలను రైతులు సాగుచేసుకోవచ్చును. కరువు వంటి బెట్ట పరిస్థితులలోనూ రైతుకు కొంతవరకు పంటనిస్తాయి. పంట వేసిన రైతుకు పంట పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఈ పంటల్లో రాదు. పంట బాగా పండినపుడు కూడా, ఈ పంటల ధాన్యాన్ని ఇతర పంటల కంటే ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చును. కాబట్టి ధరలేనప్పుడు ధాన్యాన్ని కొంతకాలం నిలువ వుంచి ధర వచ్చినపుడు అమ్ముకునే సౌలభ్యం ఈ పంటలకుంది.

పోషక భాండాగారాలు - చిరుధాన్యాలు

చిరుదాన్యాలలో ప్రజా ఆరోగ్యానికి అవసరమైన పోషకాలన్నీ సమతుల్యంగా కలిగి ఉంటాయి. నిదానంగా జీర్ణమయ్యే పిండి పదార్థములు, పీచుపదార్థము, మాంసకృత్తులు, ఖనిజ లక్షణాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పైటోకెమికల్స్ చిరుధాన్యాలలో మెండుగా ఉంటాయి. మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల కంటే చౌకైన ఆహార పదార్థాలు లేవనే చెప్పాలి.

జీవనశైలి వ్యాధులకు దివ్యఔషధం - చిరుధాన్యాలు

మదుమేహం, స్థూలకాయం, కేన్సర్, గుండెజబ్బులు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారికి, చిరుధాన్యాల ఆహారం దివ్యఔషధంగా పనిచేస్తుంది. నెమ్మదిగా జీర్ణమయ్యే పిండి పదార్థాల వల్ల మధుమేహం, స్థూలకాయం ఉన్నవారికి ఈ ఆహారం ఎంతో ఉపయోగకరం. ఎక్కువ పీచు పదార్థాలుండడంతో మలబద్ధకం, పేగుల కేన్సర్ వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ ఆహారం చాలా మంచిది. చిరుధాన్యాలలో మెగ్నీషియం, ఇతర ఖనిజ లవణాలు అధికంగా ఉండడం వలన రక్తపోటు, గుండెజబ్బులు కేన్సర్‌లతో బాధపడే వారికి ఈ ఆహారం ఉపశమనాన్ని ఇస్తుంది. చిరుధాన్యాలలో అధికంగా ఉండే 'బి' విటమిను, పైటోకెమికల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడమేకాకుండా, కేన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తాయి.

సాగులో రైతులకు అవరోధాలు

చిరుధాన్యాలను తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చునని, ప్రజల్లో వీటి వినియోగంపై అవగాహన పెరిగి, వీటికి డిమాండు పెరుగుతున్న విషయం రైతులకు తెలిసినా, రైతులు ఈ పంటల సాగుకు ఎక్కువగా ఆసక్తి కనపరచడం లేదు. ఎందుకంటే చిరుధాన్యాల సాగు సులభమైనప్పటికీ, కోత తర్వాత వీటిని మార్పిడి చేయడం సమస్యాత్మకంగా రైతులు భావిస్తున్నారు. ఈ పంటల నూర్పిడి కూలీలతో ముడిపడి కష్టంతో కూడుకున్నపని. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ కూలీల అందుబాటు అంతంత మాత్రంగానే ఉంది. ఉన్న వారు కూడా ఈ పంటల నూర్పిడి పనుల వలన చర్మ, కంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువౌతాయని ఈ పనికి రావడం లేదని రైతులు ఎక్కువగా ఈ పంటల సాగుకు ముందుకు రావడం లేదు. ఈ పంటలను నూర్పిడి చేసే యంత్రాలు అక్కడక్కడ అభివృద్ధి చేసినా, ఈ పంటలను ఎక్కువగా సాగు చేసే చిన్న సన్నకారు రైతులకు ఈ యంత్రాల ధరలు అందుబాటులో లేవనేది రైతుల వాదన. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాస్త్రజ్ఞులు చిరుధాన్యాల నూర్పిడికి సన్న, చిన్న కారు రైతులకు అందుబాటులో ఉండే విధంగా, అన్ని ప్రాంతాలలో చౌకగా, సులభంగా లభించే విధంగా యంత్రాలను రూపకల్పన చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

వాతావరణ మార్పులను తట్టుకొని, ప్రజానీకానికి ఆహార, ఆరోగ్య భద్రతనిచ్చే చిరుధాన్యాల ప్రాముఖ్యతను నేడు అంతర్జాతీయ సమాజం గుర్తించింది. వీటి ప్రాముఖ్యతను రైతులు, వినియోగదారులు మరియు ప్రభుత్వ విధానకర్తలలో అవగాహన కల్పించడానికి భారత దేశ సూచన మేరకు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా" ప్రకటించింది. కాబట్టి వాతావరణ పరిస్థితులను తట్టుకొని, మన రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగి, నేడు ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల యాజమాన్యంలో కీలక పాత్ర పోషించగల చిరుధాన్యాల సాగుకు మరియు వినియోగానికి అందరూ తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉంది.

- మెరుగు భాస్కరయ్య, ఏడీఏ
వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం
తిరుపతి
సెల్: 9701590192

వర్తమానానికి శక్తివంతమైన గొంతుకే

జానపద విజ్ఞానం

ప్రజాశక్తి- కుప్పం

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల అత్యంత ప్రాచీన ఆచార, సంప్రదాయాలను, నడవడిక, అలవాట్ల గురించి అనగా సాంప్రదాయకంగా ప్రాచీన కాలం నుండి పాటిస్తున్న వాటిని జానపద విజ్ఞానం అంటారు. ఏ జనసమూహం గురించి అయినా అధ్యయనం చేయాలంటే వారి సంస్కృతి స్వరూపాల వలనే సాధ్యమవుతుంది. జానపద విజ్ఞానంను నిర్వచించడం కొంత కష్టతరమైనది. ఎందుకంటే మానవుని జీవితంలో, సంస్కృతిలోని అన్ని విషయాలను తనలో ఇముడ్చుకోగలిగినంత విశాలమైనదిని అంటారు. జానపద విజ్ఞానంలో ప్రధాన అంశాలుగా కథలు, గేయాలు, నృత్యాలు, ఆటలు, పాటలు, జానపదుల గాత్ర సంఘీతం, వాద్య సంఘీతం, తోలు బొమ్మలాట, యక్షగాణం, వీధి నాటకం, కోలాటం, పగటి వేషాలు, గారడీ విద్యలు, ఇతర సాంఘీక ఆచారాలు, పండుగలు, ఉత్సవం, నమ్మకం, అలంకణలు, కళలు, చేతివృత్తులు, వాస్తు, ఖగోళం, ఆహారం, పానియం వాక్కు, మాండలికాలు, సామెతలు, పొదుపు కథలు, మొదలైనవన్నీ జానపద విజ్ఞానంగా చెప్పడమైనది.

జానపద విజ్ఞానాన్ని ఆంగ్లంలో ఫోక్‌లోర్ అంటారు. ఈ పదాన్ని డబ్ల్యూజె థామన్ అనే ఆంగ్లేయుడు 1846 సంవత్సరంలో ఆగస్టు 22 తేదీన ది అథీనియం అనే పత్రికకు ఉత్తరంలో ఈ పదాన్ని పేర్కొన్నారు. ఆనాటి నుండి నేటి వరకూ ప్రపంచంలో జానపద విభాగాలున్న ప్రతి ప్రాంతంలోనూ ఆగస్టు 22వ తేదీన ప్రపంచ జానపద దినోత్సవంగా జరుపుకుంటారు. ఫోక్ అనగా ఏదేని జనసమూహం, లోర్ అనగా ఆ జన సమూహానికి సంబంధించిన విజ్ఞానము అనగా వాక్కు రూపంలో ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించే ఆచార సంప్రదాయాలుగా కూడా చెప్పవచ్చు. పల్లెలన్నీ పట్టణాలుగా రూపొందుతున్న తరుణంలో జానపద విజ్ఞానం గ్రంథంలో అభిప్రాయం వ్యక్తం చేశారు.

జానపద విజ్ఞానం ఒక ప్రత్యేక అధ్యయన విభాగమై నేడు ఆయా విశ్వవిద్యాలయాల్లో ఎం.ఎ కోర్సులు, పరిశోధనలు జరుగుతున్నాయి. దక్షిణ రాష్ట్రాల కూడలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో జానపద విజ్ఞానం మరియు గిరిజన అధ్యయన శాఖ ఉన్నది. గిరిజన, గ్రామీణ, పట్టణ జీవితం మరియు చరిత్ర యొక్క అన్ని అంశాలను కలిగి ఉన్న ద్రావిడ సంస్కృతి అధ్యయనం ద్రావిడ విశ్వవిద్యాలయం యొక్క ప్రధాన లక్ష్యం, జానపద కథలను అధ్యయనం చేయకుండా ఒక సమాజం యొక్క సంస్కృతి అధ్యయనం పూర్తి చేయబడదు. ఎందుకంటే సామాజిక జీవితంలోని అన్ని అంశాలను జానపద కథలుకు సంబంధాలుగా అనిపిస్తాయి. అందువల్ల జానపద మరియు గిరిజన అధ్యయనాల విభాగం ద్రావిడ విశ్వవిద్యాలయం యొక్క ప్రధాన ఆలయం, ఇది ద్రవిడ విశ్వవిద్యాలయం యొక్క ముఖ్య ప్రయోజనం కోసం పని చేస్తుంది. జానపద మరియు గిరిజన అధ్యయనాల విభాగం సెప్టెంబర్ 2003లో స్థాపించబడింది.





టీడీపీ బలోపేతమే నా ధ్యేయం : బాబు

ప్రజాశక్తి-గుడిపల్లి

కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, టిడిపి బలోపేతమే నా ధ్యేయం అని టిఎం బాబునాయుడు అన్నారు. గుడిపల్లి మండలం సోడిగానిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన టిఎం బాబునాయుడు కుప్పం నియోజకవర్గ యువత జనరల్ సెక్రటరీగా రెండుసార్లు, జిల్లా యువత పార్టీ ఉపాధ్యక్షునిగా రెండుసార్లు, రాష్ట్ర యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా రెండుసార్లు అతని కషిని గుర్తించి పార్టీలో వివిధ హోదాలు కల్పించారు. ఇందులో భాగంగా .. మండలంలో సామాజిక సేవలు చేస్తూ మండల ప్రజలకు సుపరిచితుడయ్యాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో గుడిపల్లి మండల సింగల్ విండో వైస్ చైర్మన్ గా విధులు నిర్వహించి రైతులకు అండగా అన్ని విధాలుగా ఆదుకుంటూ అదేవిధంగా ఆయన ఎల్లప్పుడూ ప్రజల సేవకై పని చేస్తూ మండల ప్రజల మన్ననలను పొందుతూ కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్, తన సొంత నిధులతో ప్రజలకు ఆహారం, మందులు పంపిణీ చేసి ఆదుకున్నారు. అదేవిధంగా మానవసేవే మాధవ సేవగా భావించి కరోనాకాలంలో ఆనందయ్య మందును మండల ప్రజలకు గ్రామ గ్రామాన పంపిణీ చేయడంతో ఆయన మండలంలో చెరగని ముద్ర వేసుకున్నారు ఆయన సేవలను గుర్తించిన తెలుగుదేశం అధిష్టానం గుడిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఆయనకు బాధ్యతలు అప్పగించారు... దీనితో అతని బాధ్యత ఇంకా పెరగడంతో మండలంలోని 18 గ్రామ పంచాయతీ తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులకు ప్రజలకు... సుపరిచితుడై టిడిపి పార్టీ బలోపేతానికి అంకితభావంతో తన వంతు కషిగా పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తూ సామాజిక సేవలు చేస్తూ టిడిపి కార్యకర్తలు పిలిస్తే పలికే నాయకుడిగా ఎదుగుతూ జాతీయ టిడిపి నాయకులు సయితం పేరు పెట్టి పిలిచే నాయకుడిగా తయారయ్యారు. అలాంటి నాయకుడు బాబు నాయుడు చిన్న వయసులో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని స్వయంకషితో ఎదుగుతూ తనవంతు సహాయంగా ప్రజాసేవే చేస్తూ ఆయన పనిచేస్తూ అధికార పక్ష విమర్శలు లెక్కచేయకుండా తన పని తను చేస్తూ ఆయన టిడిపి బలోపేతానికి కషి చేస్తున్నారు. కార్యకర్తలకు... 24 గంటలు అందుబాటులో ఉంటూ... తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. 'ప్రజాశకి'కి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి అక్షరం ప్రజల పక్షం ఉంటూ వార్తలు రాసే ప్రజాశక్తికి అభినందనలు తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తాం: రెక్టార్

ప్రజాశక్తి-గుడిపల్లి

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్–6 ఆధ్వర్యంలో గుడుపల్లె మండల పరిధిలోని గుండ్లసాగరం పంచాయితీ పరిధిలో "నాదేశం నామట్టి" కార్యక్రమంలో భాగంగా రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... గుండ్లసాగరం పంచాయితీని వర్శిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్– 6 తరపున దత్తత తీసుకుని కార్యక్రమాలు చేపడతామన్నారు. మొక్కలు నాటడం, మెడికల్ క్యాంపులు చేపట్టడం, స్వచ్ఛత పరిశుభ్రత వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి పంచాయితీ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. పల్లెలు పచ్చగా ఉంటే దేశం సిరిసంపదలతో తూలతూగుతుందని, మొక్కలు నాటడం వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకం మెట్లని, నాటిన మొక్కలను పసిపాపలాగా కాపాడాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపై ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని రూపుమాపాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలలో హరితదేశంలో చూడాలన్న ప్రతిజ్ఞను గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ గ్రామాల్లో సైతం మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించాలని కోరారు. వర్శిటీ ఎన్ఎస్ఎస్ తరపున గ్రామాల్లో మొక్కలను నాటి పచ్చదనం పెంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వై.సి.రెడ్డి, డిఆర్ఓ మదనమోదన్, వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.యశోద, యూనిట్–6 ఆఫీసర్ డా.యం.హరికృష్ణ, యూనిట్ ఆఫీసర్లు డా.జి.శ్యెలమ్మ, డా.శోభారాణి, డా.శ్రీనివాసులు, పిఆర్ఓ డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గుండ్లసాగరం పంచాయితీ సర్పంచ్ నాగరాజన్, పంచాయితీ కార్యదర్శి నలిని, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో
పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
కె. పురుషోత్తం, డి.ఇ.ఇ, కుప్పం.
మనోజ్ఞ, ఎ.ఇ.ఇ కుప్పం.
బి. హేమలత, ఎ.ఇ.ఇ కుప్పం.
మధుసూదన్, ఎ.ఇ, గుడుపల్లి
రవితేజ, ఎ.ఇ, శాంతిపురం
వెంకటరమణ ఎ.ఇ, రామకుప్పం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
శాంతిపురం మండలం

ఓటమి ఎరుగని దళిత నాయకుడు కుప్పస్వామి

ప్రజాశక్తి - కుప్పం

మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలంలో రాజకీయంగా ప్రత్యర్థులపై విజయకేతనాన్ని ఎగరవేయడం ఆయనకున్న ప్రజాబలం... దళితుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాంత అభివద్ధి కోసం ఆయన హయాంలో అధికారంలో ఎన్ని పార్టీలు మారిన కుప్పస్వామికంటూ అధికార ప్రతిపక్ష పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉండేది... 1970 వ సంవత్సరం ప్రాంతంలోనే దళితుల కోసం తాను సైతం అంటూ ముందుకు వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు నిలిచారు. దళితుల రాజాధికారం కోసం కుప్పం గ్రామపంచాయతీలో వార్డు మెంబర్గా ఎన్నికల్లో పోటీ చేసి మొదటగా 1970లో విజయ కేతనాన్ని ఎగురవేసి ఆనాటి నుండి 2000 సంవత్సరం వరకు సుమారుగా 30 సంవత్సరాలు తన రాజకీయ ప్రస్థానంలో ఓటమి ఎరుగని నాయకుడిగా స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ రాజకీయ ప్రస్థానంలో జిల్లా, రాష్ట్రస్థాయి అప్పటి అధికార పార్టీ అయిన నేషనల్ ఇండిపెండెంట్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవులు ఇస్తామన్నా ఆయన తన వాళ్ళ కోసం రాజకీయంగా స్థానికంగా తాను ఉంటేనే న్యాయం చేయగలుగుతానని పేర్కొంటూ ఆ పదవులను సున్నితంగా తిరస్కరించారు. ఈ విషయాన్ని ఎన్నికల సందర్భంగా జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు ఒక్కానించి పేర్కొనడం గమనార్హం. ఏనాడూ తాను తన కుటుంబానికి గాని, తన సొంత ప్రయోజనాల కోసం ఆలోచించకుండా తన సామాజిక వర్గ ప్రజలను వద్ధిలోనికి తెచ్చేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు అట్టడుగు వర్గాల్లో ఉన్న దళిత సామాజిక (ఆదిద్రావిడ) వర్గానికి సంక్షేమం కల్పించే విధంగా విశ్వాసంగా కషి చేశారు. ఏనాడూ పత్రికల్లో వార్తల కోసం ముందు ఉండక వెనకనుంచి తన సామాజిక వర్గాన్ని తన వంతు అభివద్ధి పథంలో నడిపేందుకు ఆయన ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పెద్దలైన బిఆర్ దొరస్వామి నాయుడుకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.


దళిత నాయుడు కుప్పస్వామి

అట్టడుగు వర్గాలు తమ మనుగడ కోసం కొత్తపేట నుంచి యువకులు కొన్ని సందర్భాల్లో చిన్న చిన్న గొడవలు సష్టించిన వారిపై పోలీసులు పెట్టే కేసులపై ఆయన వకాల్తా తీసుకొని వాదించే వారని అయితే కుప్ప స్వామి న్యాయం ప్రకారం సపోర్ట్ (ఊతం) వకీలుకు తగిన ఆధారాలు ఇచ్చేవారు. ఈ క్రమంలో ఎవరు అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్న ఉద్దేశంతో వకీలు అయిన బిఆర్ దొరస్వామి నాయుడు వారికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారు. 1973 ఆ ప్రాంతంలో గుడిసె వీధి అని పిలవబడే కొత్తపేట కూర్మాయపురం అనే ప్రాంతాన్ని నేడు కూర్మైపురం అనే నామకరణం చేసేందుకు ప్రత్యేక కారణం ఉంది. కూర్మాయి అనే ఐఏఎస్ అధికారి దళితుల కోసం, దళిత సంక్షేమం కోసం అభివద్ధి చేస్తూ ఆనాడు తన వంతు అధికారికంగా పూరి గుడిసెలకు అప్పట్లో పక్క ఇల్లుగా పేర్కొనే పెంకుటిల్లు 76 ఇండ్లకు ప్రభుత్వం తరపున మంజూరు చేశారు. అయితే మంజూరు చేసిన 76 ఇళ్ల కోసం స్థలం కేటాయింపులో గ్రామ పెద్దలైన ఆరుగురిపై కేసులు సైతం నమోదయ్యాయి. ఈ ఆరుగురిలో కుప్పసామి సైతం ఉన్నారు. అయితే న్యాయస్థానంలో పలు సంవత్సరాలు న్యాయపోరాటం చేసి ఆ ఇంటి స్థలాలను గ్రామస్తులకు ఇప్పించి ఈ బహత్తర కార్యక్రమానికి తనవంతు కషిచేసిన అప్పటి జిల్లా కలెక్టర్ అయినా కూర్మాయి ఐఏఎస్పేరుని కూర్మైపురంగా నామకరణం చేయడం జరిగింది. నాటి నుండి 2000 సంవత్సరం వరకు రాజకీయంగా దళిత సామాజిక వర్గ అభివద్ధి కోసం అనునిత్యం కషి చేస్తూ ఏడుపదుల వయసు మీద పడటం తో స్వచ్ఛందంగా ఆయనే రాజకీయాలను వదులుకోవడం జరిగింది.

70వ శతకంలో పూరి గొడిసెలుగా ఉన్న గుడిసె వీధి

కూర్మాయి ఐఏఎస్ అధికారి మంజూరు చేసిన పెంకుటిల్లు

అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న నేటి కూరుమాయపురం

అన్ని రంగాల్లోనూ కుప్పం అభివృద్ధి సాధించాలి

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఇప్పటి దాకా కుప్పం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వాలు పథకాలు రూపొందించలేదు. ఈ ప్రాంతంలో పారిశ్రామికంగా విద్యా వైద్య రంగాలలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధన కోసం ఇప్పటికైనా సమగ్రపథకాలు రూపొందించాల్సి ఉంది. ముప్పై సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఈ ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఇందులో వాస్తవం లేదు. ఒక జాతీయ రహదారి, ఒక ప్రయివేటు మెడికల్ కళాశాల తప్ప ఇతరరాత్రా అభివృద్ధి ఏమీ లేదు. హంద్రీనీవా కాలువ తవ్వుతున్నప్పటికీ నీళ్లు వచ్చే పరిస్థితి లేదు.

ఈ ప్రాంతంలో నిర్దిష్టమైన భారీ లేదా మధ్యతరహా పబ్లిక్, ప్రయివేటు రంగాల పరిశ్రమలు ఏవీ లేకపోవడం వల్ల నియోజకవర్గంలోని ప్రతి పట్టణం, గ్రామం నుంచి వేలాది మంది రోజూ ఉదాయాన్నే రైలులో బెంగుళూరు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు. కావున వెంటనే ప్రభుత్వ రంగంలో కొన్ని భారీ మధ్యతరహా పరిశ్రమలైనా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే నిరుద్యోగ యువతకు కొంత ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాంతంలోని పంటలన్నీ ప్రధానంగా వర్షాధారంగా నడుస్తున్నాయి. కరువు ప్రాంతం అయినందున ఎల్లప్పుడూ వర్షాభావం వెంటాడుతోంది. దీనివల్ల రైతులు నష్టపోతున్నారు. కృష్ణాగోదావరి నదీ జలాల్లోని చిత్తూరు జిల్లా వాటాగా రావాల్సిన 100 టిఎంసిలు జిల్లాకు కేటాయిస్తే అందులో నుంచి కుప్పం నియోజకవర్గానికి ఐదారు టిఎంసిల నీటిని కేటాయించుకునే అవకాశం వస్తుంది. ఆ విధంగా నీటి కేటాయింపులు చేయకుండా హంద్రీనీవా లింకు కెనాల్ పేరుతో కాలువల తవ్వకాలు ఊర్తి చేసినప్పటికి నీళ్లు వచ్చే అవకాశం మాత్రం ఉండదు. ప్రస్తుతమున్న హంద్రీనీవా పథకంలో భాగంగా అనంతపురం జిల్లా నుంచి చీలి వచ్చే పుంగనూరు బ్రాంచి కాలువ ద్వారా చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంతాలకు గానీ, కుప్పం ప్రాంతానికి గానీ ఆచరణలో నీళ్లు రావనే విషయం తెలిసిపోయింది. గత రెండు సంవత్సరాల అనుభవం ద్వారా అర్థమవుతోంది. దీని ప్రత్యామ్నాయంగా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వచ్చే గాలేరు – నగరి కాలువ ద్వారా జిల్లాలోని పడమటి ప్రాంతాలకు నీటిని తెప్పించుకునేందుకు అవకాశం ఉంది. గాలేరు– నగరి కాలువలో, కడప జిల్లా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా ఉన్న గండికోట రిజర్వాయర్ నంచి 15 నుంచి 20 టిఎంసిల వరకు నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. ఆ విధంగా తీసుకుంటే ఆ నీటిలో నండికుప్పం ప్రాంతానికి కూడా ప్రస్తుతం తవ్వుతున్న కుప్పం పుంగనూరు బ్రాంచి లింకు కెనాల్ ద్వారా నాలుగైదు టిఎంసిలు తీసుకునేందుకు అవకాశం ఉంది. ఒక టిఎంసి నీటితో 10వేల ఎకరాల ఆరుతడి పంటలకు ఉపయోగించుకునే ప్రకారం ఒక్కొక్క మండలానికి ఒక టిఎంసి లెక్కన నాలుగు మండలాలకు నాలుగు టిఎంసిల నీటిని కేటాయిస్తే 45వేల ఎకరాలలో ఆరుతడి పంటలు పండించుకోవచ్చు. విద్యారంగంలో ద్రవిడ యూనివర్శిటీ ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో అదనంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక మెడికల్ కలాశాల, కొన్ని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు, అదనంగా ఇంకో యూనివర్సిటీ, ప్రతి మండల కేంద్రంలో డిగ్రీ, జూనియర్ కాశాలలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కుప్పంలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ఏర్పాటు చేయాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి తోర్పడేందుకు గాను కుప్పం నుంచి పలమనేరు మీదుగా ఒక వైపున చిత్తూరుకు, ఇంకో వైపున మదనపల్లికి రైల్వే లైను ఏర్పాటు చేయాల్సిన అవరం ఉంది. పై విధంగా కుప్పం నియోజవర్గం సమగ్రాభివృద్ధి సాధించాలంటే ఈ ప్రాంతాల్లోని అని వర్గా జనం ఒక ఉమ్మడి అవగాహనతో ఐక్యఉద్యమం సాగిస్తే సానుకూల ఫలితాలు సాధించుకోవచ్చు.

అభివృద్ధి పథంలో ద్రావిడ విశ్వవిద్యాలయం

ప్రజాశక్తి - గుడిపల్లి

ద్రావిడ రాష్ట్రాల కూడలిలోని కుప్పం ప్రాంతంలో 1997 అక్టోబర్ 20న ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ద్రావిడ భాషలు, సంస్కతి పరిరక్షణ, అభివద్ధి పరుచుకునే లక్ష్యంతో ద్రావిడ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. విశ్వవిద్యాలయ స్థాపన కోసం ప్రభుత్వం 1000 ఎకరాలకుపైగా స్థలాన్ని కేటాయించింది. కంప్యూటర్ సైన్స్, సిడిఎల్పి, చరిత్ర విభాగాలతో ప్రారంభమై ప్రస్తుతం 30 విభాగాలకు విస్తరించింది. ద్రావిడ విశ్వవిద్యాలయం క్యాంపస్ పచ్చదనంతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ప్రస్తుతం ద్రావిడ విశ్వవిద్యాలయం వివాదాలకు దూరంగా అభివద్ధి పథంలో ముందుకెళుతోంది.

ద్రావిడ భాషలు, సంస్కతులపై విస్తతమైన పరిశోధనలు వర్సిటీలో కొనసాగుతున్నాయి. సంస్కతి, భాష, చరిత్ర పరిరక్షణకు నాలుగు రాష్ట్రాల నుంచి 27 భాషల్లో అనేక వందల మంది పరిశోధకులు, పరిశోధనలకు వేదికగా నిలిచింది. వందల సంఖ్యలో గ్రంథాలు.. వేల సంఖ్యలో పరిశోధనల పత్రాలు ప్రచురించి ద్రవిడ భాష, శాస్త్ర, జానపద కలలకు జీవం పోస్తోంది. ఇప్పటి వరకు 500 మందికి పైగా విద్యార్థులు పిహెచిడి పట్టాలు అందుకున్నారు. జానపద కళలు, భాషలు ఇలా అనేక అంశాలపై పరిశోధనలు సాగుతున్నాయి. వర్సిటీకి మొదట వీసీగా వచ్చిన ఆచార్య అరుణాచలం నుండి ప్రస్తుత వీసీ ఆచార్య తుమ్మల రామకష్ణ వరకు -ప్రతి ఒక్కరూ వర్సిటీ అభివద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించారు.

వర్సిటీకి నాక్ "బి" గ్రేడు గుర్తింపు.....

ద్రావిడ విశ్వవిద్యాలయ అభివద్ధికి "నాక్" గుర్తింపు కోసం 2018, ఆగస్టు 9, 10, 11వ తేదీల్లో ఐదుగురు బందంతో కూడిన నాక్ కమిటీ సభ్యులు వర్సిటీని సందర్శించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. సెప్టెంబర్లో వర్సిటీకి నాక్ "బి" గ్రేడును కేటాయించారు. దీంతో ద్రావిడ విశ్వవిద్యాలయం దేశ, ప్రపంచ పుటల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నట్లు అయింది. ఈ గుర్తింపు కారణంగా వర్సిటీకి అదనంగా యు.సి.సి నుండి సంవత్సరానికి రూ.5 కోట్ల వరకు నిధులు రానుంది. అదేవిధంగా వర్సిటీ అభివద్ధికి నాక్ గుర్తింపు ఎంతగానో దోహదపడింది.

దేశంలోనే స్వచ్ఛ క్యాంపస్‌లో 9వ స్థానం

ద్రావిడ విశ్వవిద్యాలయానికి స్వచ్ఛ క్యాంపస్ ర్యాంకింగ్ భారతదేశంలోనే 9వ స్థానం లభించింది. దేశ నలుమూలల నుండి విద్యా సంస్థలు 6 వేలకు పైగా దరఖాస్తులు చేసుకున్నారు. కమిటీ 200 విద్యా సంస్థలను స్క్రూట్నీ చేసి స్వచ్ఛభారత్ కమిటీ సభ్యులు విద్యా సంస్థల్లో పర్యటించి నివేదికలు పంపారు. వీటిలో మొదటి పది స్థానాలను ప్రకటించగా ద్రావిడ విశ్వవిద్యాలయానికి 9వ స్థానం దక్కింది. ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని వర్సిటీ వైస్-ఛాన్సరల్, రిజిస్ట్రార్లు అక్టోబర్ 1, 2018న అందుకున్నారు.

ఆడిటోరియం, లైబ్రరీ భవనాలు వర్సిటీకి మచ్చుతునకలు

వర్సిటీలోని ఆడిటోరియంలో భాగంగా ఓ వైపు సెమినారు హాలు, మరో వైపు ఆడిటోరియంను నిర్మించారు. వర్సిటీలో ఆడిటోరియం, నూతన లైబ్రరీ భవనాలు మచ్చుతునకలుగా నిలుస్తుంది. ఈ లైబ్రరీ భవనాన్ని యు.జి.సి నిధులతో రూ.4,00,19,256లతో నిర్మించారు. దీంతో పాటు వర్సిటీ హాస్టల్ భవనాలు, ప్రతి విభాగం వద్ద పార్కింగ్ షెడ్లును నిర్మించారు. అదేవిధంగా వర్సిటీలో నూతన హెల్త్ సెంటర్ భవనాన్ని పూర్తి చేసి ప్రారంభించారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో 7వేల పుస్తకాలతో ప్రారంభమైన గ్రంథాలయం నేడు.. 90 వేలకుపైగా పుస్తకాలను కలిగివుంది. 2012లో ఏర్పాటైన డిజిటల్ గ్రంథాలయంలో ప్రతి విద్యార్థి ఉచితంగా గంటపాటు అంతర్జాల సేవలు పొందే అవకాశాన్ని కల్పించారు. ప్రతి రోజూ విద్యార్థులు డిజిటల్ గ్రంథాలయంలో అంతర్జాల సేవలు అందుకుంటున్నారు.

వర్సిటీలో శిల్పకళా సౌందర్యం...

ద్రావిడ విశ్వవిద్యాలయంలో కర్ణాటక శిల్పకళా అకాడమీ వారి సహకారంతో శిల్పకళలపై జరిగిన వర్కుషాపులో రూపుదిద్దుకున్న 10 శిల్పకళా ఖండాలను విశ్వవిద్యాలయంలో వ్యూహాత్మక ప్రదేశాల్లో అమర్చడంతో పాటు ప్రతి విభాగం ముందు రాతిఫలకలపై ఆయా విభాగం యొక్క ప్రాధాన్యతను, ఆశయాలను తెలిపే విధంగా అమర్చారు. దీంతో వర్సిటీ క్యాంపస్లో శిల్పకళా సౌందర్యంతో అందర్నీ ఆకర్షిస్తున్నాయి.

ప్రచురణల కేంద్రంతో పుస్తకాలు, జర్నల్స్ ప్రచురణలు...

ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రచురణల కేంద్రం ద్వారా ద్రావిడ భాషలతో పాటు ఆంగ్లంలో పుస్తకాలను ప్రచురిస్తున్నారు. ప్రస్తుతం ప్రచురణల కేంద్రం ద్వారా తెలుగు, తమిళం, కన్నడం, తుళు, మళయాలం భాషలతో పాటు ఆంగ్లంలో 300 పుస్తకాల దాకా ప్రచురించి దేశం మొత్తం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో పాటు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, ఆంగ్ల భాషల్లో పరిశోధన పత్రికలు వెలువరిస్తున్నారు.

ద్రవిడ జానపద కళల పరిరక్షణ....

జానపద కళల పరిరక్షణకు వర్సిటీలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి.. పురాతన వస్తువులు సేకరించి ఒక ప్రదర్శన శాలను అందుబాటులో ఉంచారు. జానపద గిరిజన అధ్యయన శాఖ తరఫున విస్తత స్థాయిలో పరిశోధనలు సాగించడానికి అంతరించిపోతున్న చిన్నచిన్న భాషలను గుర్తించి వాటిని భద్రపరచడం జరుగుతోంది.

మూలికలపై పరిశోధనలు...

భారతదేశంలో అంతరించిపోతున్న మూలికా వైద్యాన్ని భావితరాలకు అందించాలన్న ఆశయంతో విశ్వవిద్యాలయంలో మూలికా వనాన్ని ఏర్పాటు చేశారు. 10 ఎకరాల విస్తీర్ణంలో 2500 వనమూలికల మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కలతో బయోటెక్నాలజీ విభాగం పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థులు ప్రయోగాలు చేస్తున్నారు.

వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

ద్రావిడ విశ్వవిద్యాలయం అభివద్ధికి కషి చేస్తున్నాం. వర్సిటీలో విద్యార్థులకు హాస్టల్స్, మెస్, ఇంటర్నెట్, త్వరితగతిన పరీక్షలు, ఫలితాలు విడుదల లాంటి అన్ని మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నాం. ఇప్పటికే వర్సిటీకి జి ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ను సాధించాం. ద్రావిడ విశ్వవిద్యాలయం ఏర్పాటైన లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాం. వర్సిటీ న్యాక్ ఏ గ్రేడు గుర్తింపుకు అన్ని విధాలా శ్రమిస్తున్నాం.

- ఆచార్య ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గుడుపల్లి టి.డి.పి పార్టీ ప్రెసిడెంట్లు మరియు నాయకులు
జి.మంజునాథ్, పార్టీ ప్రెసిడెంట్ గుడుపల్లి (మం)
పి.ఎస్. మంజునాథ్, పార్టీ ప్రెసిడెంట్ సంగనపల్లి
వి. యుగంధర్ రెడ్డి, పోగురుపల్లి పార్టీ ప్రెసిడెంట్
యం. హనుమంతు, పి.బి.వాడ, పార్టీ ప్రెసిడెంట్
గోపి, దాసమానపల్లి, పార్టీ ప్రెసిడెంట్
యం. వెంకట్రాముడు కుప్పిగానిపల్లి, పార్టీ ప్రెసిడెంట్
ఎన్. దేవరాజు మాజీ ఎం.పి.టి.సి. కుమారుడు మరియు సీనియర్ టి.డి.పి నాయకుడు, గుడుపల్లి (మం),
వి. చంద్రప్ప అగరం పంచాయతీ, పార్టీ ప్రెసిడెంట్,

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
“ ప్రతి అక్షరం ప్రజల పక్షం ”
అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే
పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ఇవే మా శుభాకాంక్షలు.
ఎన్. రాధా క్రిష్ణా,
యం.పి.డి.ఓ
రామకుప్పం మండలం,
చిత్తూరు జిల్లా.
మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది మరియు రామకుప్పం మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక,
ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి. నిజాన్ని నిర్భయంగా రాస్తూ
ప్రజల పక్షాన నిలిచి
నేడు 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
టి.యం. బాబు నాయుడు,
గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు,
గుడుపల్లి మండలం.

ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చిత్తూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడో విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్ని తెలిపారు. ఈనెల 21 నుండీ 27వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం 77999 33370 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ ఖాళీలకు ఈనెల 30న, ప్రైవేట్ ఐటిఐ ఖాళీల భర్తీ 31న చేపట్టనున్నట్లు తెలిపారు.

దళితుల పోరాట విజయం

- 'పోలాక్షమ్మ'ను దర్శించుకున్న దళితులు
- కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సానుకూల స్పందన
- తహశీల్దార్ నేతృత్వంలో ఆలయ ప్రవేశం
- తొలి నుంచి అండగా వామపక్ష, దళిత సంఘాలు

దళితులను పోలాక్షమ్మ ఆలయంలోకి రానీకుండా మూడు నెలలుగా అంతర్గత వివక్ష చూపుతున్నారు.. జాతర సందర్భంగా బహిరంగంగానే ఆలయానికి బీగాలు వేసి దళితులు అమ్మవారిని దర్శించుకోడానికి వీల్లేకుండా చేశారు. నియోజకవర్గ ఎంఎల్ఎ, మంత్రి ఆర్‌కె రోజా 'రెడ్డి' కాబట్టి స్పందించలేదనుకుందాం.. పక్కనే ఉప ముఖ్యమంత్రి దళిత సామాజికవర్గానికి చెందిన నారాయణస్వామి ఉన్నారు.. ఎంపిగానూ దళితులే ఉన్నారు.. అయినా ఏ ఒక్కరూ స్పందించిన పాపాన పోలేదు సరికదా, కనీసం పత్రికాముఖంగానూ సానుభూతిని తెలియజేయలేదు. సామాజికవర్గానికి జరిగిన వివక్షను ప్రశ్నించలేకపోయారు. ఏమైతేనేం అఖిలపక్షం ఆధ్వర్యంలో దళితులు చేసిన ఆందోళన ఫలించింది. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం ఇవ్వగా వెనువెంటనే స్పందించారు. పుత్తూరు తహశీల్దార్ పరమేశ్వర స్వామికి ఫోన్ చేసి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని హుకుం జారీ చేశారు. తహశీల్దార్ సమక్షంలో అఖిలపక్షం నేతలతో కలిసి దళితులు పోలాక్షమ్మను దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు.

దళితులకు ఆలయ దర్శనం కల్పించాలని తహశీల్దార్‌ను ఫోన్‌లో ఆదేశిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - తిరుచానూరు, పుత్తూరు టౌన్, యంత్రాంగం దళితులను ఆలయంలోకి ప్రవేశించనీకుండా వివక్ష పాటించిన ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేయాలని, దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను అఖిలపక్షం నేతలు కలిసి విన్నవించారు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని, దళితుల గ్రామాల్లోకి పోలాక్షమ్మ విగ్రహాన్ని ప్రదర్శనగా తీసుకురావాలని కోరారు. స్పందించిన కలెక్టర్ పుత్తూరు తహశీల్దార్‌కు ఫోన్ చేసి తక్షణం దళితులకు ఆలయ ప్రవేశం చేయించాలని, వారి రాజ్యాంగబద్ధ హక్కును కాపాడాలని ఆదేశించారు. శాంతి కమిటీని ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి, నాయకులు ఆర్.వెంకటేష్, రాధాక్రిష్ణ, విశ్వనాధం, మహేష్, నందయ్య పాల్గొన్నారు.

పోలాక్షమ్మ గుడిలో పూజలు

కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జోక్యంతో ప్రభుత్వ అధికారులు ఎస్ఐ, ఎంఆర్ఒలు, వామపక్ష, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్గరుండి దళితులకు మంగళవారం సాయంత్రం ఆలయ ప్రవేశం కల్పించారు. పోలాక్షమ్మకు పొంగళ్లు పెట్టి ధూపదీప నైవేద్యాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భవిష్యత్‌లోనూ ఆలయానికి తాళాలు వేయడం జరగదని ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడి ఆలయ కమిటీలో దళితులకూ చోటు కల్పించారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ గ్రామస్తులు, దళితులు కలిసిమెలసి వివక్ష వీడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయచంద్ర, అంబేద్కర్ ఆర్మీ డాక్టర్ గోపి, జైభీమ్ ఆర్మీ పులిశ్రీకాంత్, బిట్టు, ఎస్సీ, ఎస్టీ టిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద వామపక్షాలతో కలిసి దళితుల నిరసన

పోలాక్షమ్మను దర్శించుకున్న ఆనందంలో దళిత మహిళలు

దళితులపై వివక్ష అమానుషం

పలమనేరు: దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణ 77 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటికీ దళితులపై వివక్ష అమానుషమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో కెవిపిఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా పుత్తూరు మండలం రామకష్ణాపురం, గొల్లపల్లి గ్రామంలోని పోలాక్ష్మమ్మ దేవాలయంలోకి దళితులు ప్రవేశించకుండా అడ్డుకున్న ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు, కెవిపిఎస్ నాయకులు పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తల్లీబిడ్డల హత్య కేసులో...

ఉన్మాదికి ఉరిశిక్ష

పోలీసుల సమక్షంలో కోర్టుకు హాజరైన నిందితుడు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాకేంద్రమైన చిత్తూరులో ఓ ఉన్మాది మౌలాలి (47)కి ఉరిశిక్ష పడింది.. తల్లీబిడ్డతో అక్రమ సంబంధం పెట్టుకుని విషయం వెలుగులోకి రావడంతో ఇద్దరినీ హత్య చేసినట్లుగా రుజువయ్యింది. వివరాలిలా ఉన్నాయి. తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన సయ్యద్ మౌలాలి చేపలు పట్టుకుని జీవనం సాగించేవాడు. అదే గ్రామానికి చెందిన సరళమ్మతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. సరళమ్మకు ముగ్గురు సంతానం. తాగుడుకు బానిసైన సయ్యద్ మౌలాలి సరళమ్మతో పాటు ఆమె పెద్ద కుమార్తె గంగులమ్మతోనూ తన కోర్కెలు తీర్చుకునేవాడు. విషయం తెలుసుకున్న తల్లి సరళమ్మ నిలదీయడంతో 2020లో గుట్టుచప్పుడు కాకుండా ఆమెను ఇంట్లోనే హత్యచేసి ఎవరికీ తెలియకుండా గ్రామ సమీపంలోని పెద్ద ఏరులో పడేశాడు. పిల్లలు ప్రశ్నించడంతో మీ అమ్మకు కరోనా సోకిందని, ఆస్పత్రిలో ఉందని నమ్మబలికి పిల్లలతో సహా బెంగుళూరుకు మకాం మార్చేశాడు. తన తల్లిని ఏం చేశావంటూ ప్రశ్నించిన గంగులమ్మనూ హత్య చేశాడు. ఈ సంఘటనలు 2020, ఆగస్టులో చోటు చేసుకున్నాయి. సరళమ్మ, గంగులమ్మ కనిపించకుండా పోవడంతో 2021లో సరళమ్మ సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు సయ్యద్ మౌలాలిని అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరిచారు. ఫోక్సో చట్టం కింద కేసునమోదు చేసి నిందితుని చిత్తూరు సబ్‌జైల్‌లో ఉంచారు. విచారణ తుది దశకు వచ్చి నేరం రుజువు కావడంతో మంగళవారం చిత్తూరు ఏడిజే కోర్టు న్యాయమూర్తి ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

అసైన్మెంట్ భూముల పనులు పూర్తిచేయాలి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మొదటిదశలో పూర్తి అయిన గ్రామాల్లో సర్వేరాళ్లు నాటే పనులు, జిల్లాలో రెండవదశలో జరుగుతున్న రీసర్వే పనులు క్లరికల్ మాడ్యూల్, ఇతర కార్యక్రమాలు, మూడో దశలో క్షేత్రస్థాయి పనులు వేగవతంగా చేయాలని, అసైన్మెంట్ భూములకు సంబంధించి పనులు పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లతో రీసర్వే నిర్వహిస్తున్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశ పూర్తి అయిన 130 గ్రామాలకు సంబంధించిన 103 గ్రామాలకు సర్వే రాళ్లు రావడం జరిగిందని, ఇందులో 48 గ్రామాలకు సంబంధించి పూర్తిచేశారని మిగతా గ్రామాల్లో పూర్తిచేయాలన్నారు. సర్వేరాళు వచ్చిన గ్రామాల్లో ప్రభుత్వభూముల, గ్రామకంతాలలో పూర్తిచేయాలన్నారు. 2 నుంచి 4 వేల గ్రామాలకు సంబంధించి జిల్లాలో 105 గ్రామాలు తీసుకోవడం జరిగిందని, ఇందులో 87 గ్రామాలకు సంబంధించి డిఎల్ఆర్ పూర్తి అయ్యిందనీ క్లరికల్ మాడ్యూల్, ఇతర పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇంకా రీసర్వే పనులు జరుగుతున్న 65 గ్రామాలకు సంబంధించి క్షేత్రస్థాయి పనులు వేగవంతం చేయాలన్నారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. చౌకదుకానాలు, మండల స్థాయి, జిల్లా స్థాయిలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు. ఈబిక్రాప్ బుకింగ్‌లో విఆర్ఒలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళికష్ణ, డిటి శివకుమార్, సర్వేయర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యాదమరి మండలం కీనాటంపల్లికి చెందిన శివకుమార్, ఝాన్సీలకు ఆర్షిత అనే రెండు సంవత్సరాల పాప ఉంది. పదినెలల క్రితం గొంతు నొప్పి రావడంతో రాయవేలూరులోని సీఎంసీలో వైద్యపరీక్షలు చేయించగా చిన్నారికి ట్రేచల్ స్టెనోసిస్ అనే వ్యాధి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈవ్యాధి నివారణ కోసం భారీగా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో అంత స్థోమత లేక వైద్యఆరోగ్యశాఖ అధికారుల వద్ద చిన్నారి తల్లిదండ్రులు మొరపెట్టుకున్నారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి జూలై 4వ తేదీన చిత్తూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి చిన్నారి శస్త్రచికిత్స కొరకు సిఎం సహాయనిధి నుండి రూ.6లక్షల మంజూరు చేయడంతో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ చిన్నారి తండ్రి శివ కుమార్‌కు అందించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని 39వ వార్డు పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులను నగర మేయర్ ఎస్.అముద మంగళవారం పరిశీలించారు. 39వ వార్డు పరిధిలో గోకులంవీధిలో గడప గడపకు ప్రభుత్వం నిధులు రూ.5లక్షలతో జరుగుతున్న సీసీ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన పనులు వేగంగా ప్రారంభించి పూర్తి చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీసీ కాలువ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నగర మేయర్ అముద

పిల్లల్ని బడికి పంపకుంటే సంక్షేమ పథకాలు రద్దు

విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బడిఈడు పిల్లలన్ని బడులకు పంపకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో ఎస్ఎస్ఏ పిఓ.వెంకట రమణారెడ్డి, డీఈ మధుసూదన్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ శంఖర్‌బాబుతో కలసి జిఈఆర్‌పై మున్సిపల్ కమిషనర్ల, డిప్యూటీ డీఈఓలు, ఎంపిడిఓలు, ఎంఈఓలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 కల్లా జిఈఆర్ (స్థూల నమోదు నిష్పత్తి) వందశాతం పూర్తి చేయాలని ఎంపిడిఓలు, ఎంఈవోలను ఆదేశించారు. గ్రామాలలో వలంటర్ల ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వే చేసిన తర్వాత ఎంత మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లలేదనే సమాచారం తెలుస్తుందన్నారు. సర్వేపూర్తి తర్వాత పిల్లలను గుర్తించి రెండు రోజులలోగా ఐడి చేసిన పిల్లలు అందరూ పాఠశాలలో ఉండేలా ఎంఈవోలు చూడాలన్నారు. 5 నుండి 18 సంవత్సరాల పూర్తి డేటా ఎంఈఓల వద్ద ఉండాలన్నారు. డ్రాఫ్ ఔట్ అయ్యిన 6, 9 వతరగతి పిల్లలను పాఠశాలలో చేర్పించే బాధ్యత ఎంఈవోలదేనని వారు ఏపాఠశాలలో చదువుతున్నారో అన్న పూర్తి సమాచారం ఎంఈవోల దగ్గర ఉండాలన్నారు. బడి ఈడు పిల్లలను బడికి పంపకుంటే వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రద్దు చేయడం జరుగుతుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు.

భవన నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి : జెసి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు, పేదలందరికీ ఇల్లు కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని లక్ష్య సాధనకు క్షేత్రస్థాయి నుంచి అందరూ కలిసి పనిచేసి సకాలంలో లక్ష్యాలను సాధించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. జాయింట్ కలెక్టర్ మంగళవారం హౌసింగ్ పీడీ పద్మనాభం, ఈఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు హౌసింగ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న గ్రామసచివాలయ భవన నిర్మాణాలలో 73 శాతం భవనాలు పూర్తిచేయడం జరిగిందని, రానున్న మరో 15రోజుల లోపల మిగతా భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రైతుభరోసా కేంద్రాలకు సంబంధించి 73 శాతం భవనాలు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, వైయస్సార్ హెల్త్‌క్లినిక్‌లు 56 శాతం పూర్తి అయ్యాయని, ప్రభుత్వ ఆశయాల మేరకు మిగతా నిర్మాణాలను పూర్తిచేసి సెప్టెంబర్ నెలాఖరి లోపల అన్నింటినీ అప్పగించాలన్నారు. ఈసందర్భంగా మండలాల వారీగా భవనాలు పెండింగ్ పనులు జరుగుతున్న స్థానాలను గురించి క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి డివిజనల్ స్థాయి అధికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల గహనిర్మాణాలకు సంబంధించి చిత్తూరు జిల్లాకు 40వేల లక్ష్యంకు ఇవ్వటం జరిగిందని ఇప్పటివరకు 39,621 గహాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, అయితే లక్ష్యంతో సంబంధం లేకుండా ప్రారంభించిన గహాలు అన్ని పూర్తి అయ్యేంత వరకు పనులను వేగవంతం చేయాలన్నారు. స్టేజీలవారీగా కన్వర్షన్ వేగవంతంగా జరగాలని ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

అర్హులందరికీ గృహాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణాలను అర్హులందరికీ మంజూరు చేయాలని ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలంలోని నిరుపేదలకు గహాలు మంజూరు చేసి, స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. విజలాపురం పంచాయతీలో పదుల సంఖ్యలో డుప్లికేట్ పట్టాలు ఉన్నాయని సర్పంచ్ బాబురెడ్డి తెలుపగా... విచారించి ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మురళి వివరణ ఇచ్చారు. భూసమస్యలతో ఇబ్బందులను ప్రజలకు పరిష్కార చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీలు, సిసి రోడ్లు తదితర మౌలిక సదుపాయాలకు సర్పంచులు కషి చేయాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న పంటలపై ఏనుగులు చొరబడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అటవీ అధికారులను ఆదేశించారు. అలాగే నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో విలేజ్ క్లినిక్ భవనాలు సకాలంలో పూర్తిచేయాలన్నారు. అభివద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు కషి చేస్తామన్నారు. పాఠశాలల్లో నాడు- నేడు భవనాలను త్వరితకితన పూర్తి చేయాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనాలను ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బర్కతుల్లా, ఎంపీడీవో రాధాకష్ణ, సర్పంచులు మురళి, రాజగోపాల్, భాస్కర్ నాయక్, మోహన్‌నాయక్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆప్యాయతను రిటర్న్ గిఫ్టుగా ఇద్దాం

మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి- నగరి: పలు సంక్షేమ పథకాలతో ఆర్థికంగా ప్రజలను ఆదుకుంటూ, అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ రాష్ట్రాన్ని అభివద్ధి పథకంలో నడిపిస్తున్న జగనన్న విద్యాదీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి నగరి పట్టణానికి విచ్చేస్తున్నారని మన ఆప్యాయతను ఆయనకు రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చి ఆయనకు ఘన స్వాగతం పలుద్దామని మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం నగరి మున్సిపాలిటీ, మండల నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీడీ కళ్యాణ మండపాలు, సచివాలయాలు, అర్బన్ హెల్త్‌సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, పశుపరిశోధనా కేంద్రాలు, ఆలయాల అభివద్ధి, పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం, శ్మశానాలలో వసతుల కల్పన, పార్కులు, కార్పొరేట్ స్థాయికి పాఠశాలల నవీకరణ, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నవీకరణ, దారి సమస్యల పరిష్కారం, రోడ్లు, కల్వర్టుల నిర్మాణం, మొక్కలచేను కండ్రిగ వద్ద ప్రాజెక్టు, పలు ఆలయాల అభివద్ధి లాంటివి నేడు నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. ప్రజలకు ఇంత మంచిచేసిన ముఖ్యమంత్రికి మన ఆప్యాయతనే రిటర్న్ గిఫ్ట్‌గా అందించి స్వాగతం పలుకుదామన్నారు. అత్యధిక సంఖ్యలో ప్రజలకు సమావేశానికి హాజరయ్యే అవకాశాన్ని కల్పించడం ప్రతిఒక నాయకుడు, కార్యకర్త బాధ్యతన్నారు. నియోజకవర్గ ప్రజల స్వాగతం ఎలా ఎంటుందో రాష్ట్రానికి చూపాలన్నారు. రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌ఛైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, ఎంపీపీ భార్గవి, వైఎస్ ఎంపీపీలు కన్నియప్ప, ఢీల్లి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మండల కన్వీనర్ సుదర్శన నాయుడు, ఆర్బీకే ఛైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్, మండల సచివాలయ కన్వీనర్లు దయానిధి, హరి, మున్సిపల్, మండల ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



ప్రజాశక్తి- నగరి: ముఖ్యమంత్రి నగరి పట్టణానికి ఈనెల 28న విచ్చేయడాన్ని పురస్కరించుకొని భద్రతా ఏర్పాట్లను ఎస్పీ రిషాంత్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం నగరి పట్టణానికి విచ్చేసిన ఆయన కీళపట్టు, డిగ్రీకళాశాల మైదానాల్లో ఏర్పాటు చేసే హెలిప్యాడ్‌లను ఎస్పీ పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి సభాస్థలికి చేరుకునే మార్గాలను పరిశీలించి ఆ ప్రాంతాల్లో చేపట్టవలసిన భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. రోడ్‌షో నిర్వహించే సమయంలో భద్రతా అంశాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. డీఎస్పీ రవికుమార్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ సురేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆవుపై చిరుత దాడి

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం కృష్ణాపురం గ్రామం అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తోంది. మంగళవారం సాయంత్రం చిరుత ఓ పాడి ఆవుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గ్రామానికి చెందిన వచప్పా మురుగన్‌కి చెందిన 70 ఆవులు అటవీ ప్రాంతానికి మేత కోసం ప్రతిరోజు వెళుతుంటాయి. ఈ గోవులను జల్లికట్టు కోసం, పాల విక్రయం కోసం అమ్మడానికి పెంచుతున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ కోరుతున్నారు.

ప్రభుత్వ ఐటిఐకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని 2023- 24 సంవత్సరంకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో వివిధ ట్రేడులలో మూడవ దశ ప్రవేశాలకు ఈనెల 21వ తేదీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్వేటినగరం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 22 నుంచి 27తేదీలోపు ప్రభుత్వ ఐటిఐ కార్వేటినగరం కార్యాలయంలో తమ పదవ తరగతి మార్కు లిస్టు, బదిలి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని తెలిపారు. మహిళలకు డ్రస్ మేకింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 30వ తేదిన కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు ఇంటర్వ్యూకి హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలకు 91600 12999, 91609 60999 నెంబర్లను సంప్రదించాలన్నారు.

బీసీ కన్వీనర్‌గా హేమచంద్ర

బీసీ కన్వీనర్‌గా ఎంపికైన హేమచంద్ర

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ బండపల్లి కేశవ జిల్లా బిసి కన్వీనర్‌గా హేమచంద్రను ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనను ఎంపిక చేయడంమ పట్ల హేమచంద్ర అభినందనలు తెలుపుతూ జిల్లాలోని బీసీల మీద జరుగుతున్న దాడులు, బీసీలు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తూ అండగా ఉంటాలని తెలిపారు.

అంగన్వాడీలకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు గదిలో ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంను ఎంపీపీ ఈశ్వరయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఎంపీడీవో నాగరాజు ,మండల వైయస్‌ఆర్సీపీ అధ్యక్షులు గంగాధర రాయల్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లి పంచాయతీ టీఎం గొల్లపల్లికి చెందిన ఎగువింటి లక్ష్మీదేవమ్మకు రూ.26 వేల సీఎం సహాయనిది చెక్కును ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అర్జీ ఇవ్వగా ఆయన పరిశీలించి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్టు వారు తెలిపారు.

కరకమందలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి- సోమల: ఎస్.నడింపల్లి పంచాయతీ కరకమంద గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. పశుసహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో వైద్యాధికారిని చందన ప్రియ పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో 53 పశువులకు పిడుదుల మందు పిచికారి చేయడం, 12 దూడలకు నట్టల నివారణ మందు తాపించడం, మరిన్ని పశువులకు గర్భకోసవ్యాధి నివారణ చికిత్స అందజేయడం జరిగిందని తెలిపారు. పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా పసు యజమానులకు పశువులలో అధిక పాల దిగుబడి, పశువులకు వచ్చే వ్యాధులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీలోకి మాజీ సింగిల్ విండో డైరెక్టర్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తెలుగుదేశం నాయకుడు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ మొగిలీశ్వర్ మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువాను వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మొగలీశ్వర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నేతత్వంలోని వైసిపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. చీకూరుపల్లి యువనాయకుడు చందు రాయల్ ద్వారా ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని మండల, పురపాలిక, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం అందించే అవార్డుల కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 7వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ టెస్టు వివరాలను డివైఈఓ, ఎంఈఓల ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు.

వైసీపీ ఓట్లను తొలగిస్తే ఊరుకోం : ఎమ్మెల్సీ భరత్

కొత్తూరులో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలో ఉనిసిగానిపల్లి పంచాయతీలో వైసిపి ఓట్లను రాజకీయాల కక్షతో టిడిపి నేతలు తొలగించాలని ప్రయత్నిస్తే ఊరుకోబోమని ఎమ్మెల్సీ భరత్ హెచ్చరించారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మే నెలలో కుప్పం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఉనిసిగానిపల్లి పంచాయతీలో 94 బూత్‌లో దొంగఓట్లు ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వైసిపికి చెందిన 26 ఓట్లు ఉన్నాయని రాజకీయ కక్షతో చేయడం సరికాదన్నారు. గ్రామాల్లో పెళ్లిళ్లు చేసుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారిని, మతి చెందిన వారిని తొలగించాలన్నారు. తాము కూడా దొంగ ఓట్లను తొలగించాలని మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసామన్నారు. టిడిపి వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను కూడా సక్రమంగా నమోదు చేయకపోవడంతో ఎన్నికల అధికారి నామినేషన్ ప్రతులను తిరస్కరించారన్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి నామినేషన్లు నమోదు చేయడం టిడిపికి చేతకాదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, సర్పంచులు మురళి, రాజగోపాల్, మోహన్ నాయక్, విజయ్, గోవిందప్ప, జయప్ప, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో పర్యటించిన ఎమ్మెల్సీ భరత్

గుడిపల్లి: మండలంలోని ఓఎన్.కొత్తూరు గ్రామపంచాయతీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ గ్రామంలోని ప్రతి కుటుంబానికి వెళ్లి ప్రభుత్వం అందిస్తుంది సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం మార్గాలు చూపేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవప్ప నాయుడు, జడ్పిటిసి కష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి, వైస్ఎంపీపీ శ్రీనివాసులు, మండల కో కన్వీనర్ రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రజాశక్తి- యాదమరి: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయమని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. మంగళవారం యాదమరి గ్రామపంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీ, పెరుమాలపల్లి , వేణుగోపాలపురం గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని తెలిపారు. యాదమరిలో ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగు పర్చాలని ప్రజలు వారి దష్టి తీసుకొచ్చారు. అర్హులైన వారికి పక్కాఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి ధనుంజయ రెడ్డి యాదమరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి, రవీంద్ర, తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, పిఓపిఆర్డి హరి ప్రసాద్ రెడ్డి, ట్రాన్స్కో డీఈ కొండయ్య, ఏపీఓ కల్పలత, ఏపీవో బాల, ఎంపీటీసీ యాదమరి సర్పంచ్ ఝాన్సీ ఫలనీ, మాజీ జెడ్పిటిసి మనోహర్, మనోహర్ రెడ్డి, పరదేశి, బాబా, బాలాజీ, గోపి పాల్గొన్నారు.

చిన్నారికి మెరుగైన వైద్యం అందించండి

పురిటిబిడ్డ ఆరోగ్యంపై చర్చిస్తున్న స్మార్ట్‌సిటి డెవలప్మెంట్ ప్రతినిధులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డులో ఆడ శిశువును వదిలేసి వెళ్ళిన సంఘటన విధితమే.. మంగళవారం స్మార్ట్‌సిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న సంఘటలనకు సంబంధించి వివరాలను అడిగి తెసుకున్నారు. ప్రసూతి ఆసుపత్రిలో వదిలేసి వెళ్ళిన పురిటి బిడ్డ ఆరోగ్య పరిస్థితిని వివరాలను సూపరింటెండెంట్ ద్వారా తెలసుకున్న స్మార్ట్‌సిటి డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు సత్య, సాదిక్, కొమరేషన్, రవిలు చిన్నారికి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. సీసీ పుటేజీ ద్వారా తల్లిదండ్రులను గుర్తిస్తున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఇకపై ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

శాంతిపురం పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- శాంతిపురం: చిత్తూరు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబందించిన రికార్డులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందిస్తున్న సేవలను పర్యవేక్షించారు. వ్యాధి నిరోధక టీకాలు వందశాతం పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై సంతప్తి వ్యక్తం చేశారు. వైద్యధికారులు డాక్టర్ వంశీకష్ణ, డాక్టర్ ప్రసాద్, జిల్లా వైద్యాధికారి గుణశేఖర్, సూపర్వైజర్లు కోదండపాణి, శశికళ, స్టాఫ్ నర్సులు, శ్రీవాణి, దేవి, కళ్యాణి, రాధా, ఫార్మాసిస్ట్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ షంషాద్, ఏఎన్ఎంలు సరస్వతి, అరుణ, హసీనా, వళ్ళెమ్మ, పుష్ప, మునిరత్నమ్మ, జ్యోతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వాలంటీర్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: అనారోగ్య సమస్యతో మంచానపడిన ఓ వ్యక్తికి రూ.15వేలు ఆర్థిక సాయం అందించి వాలంటీర్ అనిల్ మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కె.కాశీ సింగదేవర్ (40) లివర్ వ్యాధి సమస్యలతో మంచానికే పరిమితమయ్యాడు. ఇతకి భార్య పునీదా, కూతురు కార్తిక, కుమార్ కిషోర్ ఉన్నారు. కుటుంబ పెద్ద మంచానపడటంతో కుటుంబ గడవడం భారంగా మారింది. దీంతో పునీదా కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. విషయం తెలుసుకున్న వాలంటీరు అనిల్ తన పరిధిలోని 50 కుటుంబాలను సంప్రదించి వారి నుంచి రూ.15వేలు వసూళ్ల చేసి గ్రామపెద్ద తలారి కష్ణప్ప సమక్షంలో ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు

అవస్థల్లో వాహనదారులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తవణంపల్లి మండలం గాజులపల్లి గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఆక్రమణ చేసుకోవడం వలన రహదారుల వెళ్లే వాహనాలకు ఇక్కట్లు తప్పడం లేదు. మంగళవారం లారీ, బస్సు ఎదురెదురుగా రావడంతో రహదారిలో ఇరుక్కుపోయాయి. దీంతో ద్విచక్ర వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. దీనిపై అధికారులు కానీ పంచాయతీ సిబ్బంది గాని పట్టించుకోకపోవడంతో ప్రజల అవస్థలు వర్ణాతీతంగా మారాయి. రోడ్డు ఆక్రమణకు గురి అవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని కోరారు. లేకుంటే మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహి స్తామని దుకాణదారులు, గ్రామస్తులు హెచ్చరించారు.

కొత్తపల్లికి తాగునీటి సరఫరా

కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్

ప్రజాశక్తి -సోమల: నెల్లిమంద పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ నిధులతో రూ.20లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్‌ట్యాంక్‌కు నూతనంగా పైపులైన్ ఏర్పాటుచేసి నీటి సరఫరా చేసి కొత్తపల్లి గ్రామస్తులకు తాగునీరు అందజేసినట్టు సర్పంచ్ చంద్రకళ తెలిపారు. మంత్రి చొరవతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టి పైపులైన్ ఏర్పాటుతో గ్రామంలో తాగునీటి కొరత లేకుండా సరఫరా చేయనున్నట్టు ఆమె తెలిపారు.

26న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు గదిలో ఈనెల 26వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సోమల మండల ప్రజా పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. మండలస్థాయి అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికల పత్రాలను 10 సెంట్లు జిరాక్స్ కాపీలు మండల అభివద్ధి కార్యాలయంలో రెండు రోజుల ముందు అందజేయాలని కోరారు. అదేవిధంగా మండల సర్వసభ్య సమావేశంకు కచ్చితంగా అధికారులు హాజరు కావాలని తమ క్రిందిస్థాయి సిబ్బందిని, సహాయకులను పంపకూడదని ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు.

కుప్పం అభివృద్ధికి సైకిల్ యాత్ర

బెగ్గిలిపల్లి గ్రామ పంచాయతీలో సైకిల్ యాత్ర

ప్రజాశక్తి- గుడిపల్లి: కుప్పం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్థసారధి ఆధ్వర్యంలో మండలంలోని నాలుగు మండలాల తెలుగు యువత అధ్యక్షకార్యదర్శులు బెగ్గిలిపల్లి గ్రామ పంచాయతీలో యువ సైకిల్ యాత్రను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుని లక్ష ఓట్ల మోజారిటితో గెలిపించాలని కోరారు. బెగ్గిలపల్లి నుంచి ప్రారంభైన సైకిల్ యాత్ర చిన్నశెట్టిపల్లి, కంచిబందార్లపల్లి, జోగ్యానూరు మీదుగా యామిగానిపల్లి వరకు సాగింది. కుప్పం ఇన్‌చార్జి చంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మునిరాజు, హేమంబర్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువుల వితరణ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పందన ఫౌండేషన్ వ్యవస్థాపకులు లంకిపల్లి గిరి ప్రసాద్ (కాలిఫోర్నియా) ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్యామల దాతత్వంతో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసే రావుకి స్పందన ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్యామల దాతత్వంతో విద్యార్థులకు వివిధ క్రీడలలో పాల్గొన్నందుకు ఆటలాడుకునే ఆట వస్తువులను వితరణ చేశారు. జ్యోతి వరప్రసాద్, జానకిరామన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

తమిళనాడు బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- వీకోట: మండల పరిధిలోని నాయకనేరి సమీపంలో మంగళవారం తమిళనాడు నుంచి వీకోట మీదుగా కర్ణాటకకు తరలిస్తున్న తమిళనాడు రేషన్‌బియ్యంను పోలీసులకు పట్టుకున్నారు. వీకోట సీఐ ఆశీర్వాదం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని అక్రమార్కులు వీకోట మీదుగా కర్ణాటక రాష్ట్రంకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులకు అందిన సమాచారంతో దాడులు నిర్వహించారు. కర్ణాటకకు మళ్ళించలేక వాహనదారులు బియ్యం స్మగ్లిగ్‌కు అడ్డాగా ఉన్న నాయకనేరి అటవీప్రాంతానికి తీసుకువెళ్లి బియ్యం బస్తాలను ఓ చోట దాచి ఉంచారు. యథాప్రకారం తిరిగి లోడ్ చేసుకోచ్చేందుకు టెంపో తమిళనాడు సరిహద్దులకు వెళ్లగానే అక్కడే మాటు వేసిన తమిళనాడు అధికారులు, పోలీసులు వాహనంతో సహా బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీకోట సీఐ ఆశీర్వాదం ఘటనా స్థలానికి చేరుకున్నారు. అలాగే విషయం తెలుసుకున్న తమిళనాడు ఫుడ్ సెల్ అధికారులు అక్కడికి చేరుకుని ఈ బియ్యం తమ పరిధి నుంచి వచ్చాయని దానిని తమకు అప్పగించాలని అభ్యర్థించారు. దీంతో వీకోట పోలీసులు ఆ బియ్యాన్ని వారికి అప్పగించారు. పట్టుబడిన తమిళ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తమిళనాడు ఫుడ్ సెల్ సిఐ తెలిపారు. తమిళనాడు నుంచి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పులిచెర్ల: మండలంలోని కల్లూరు జ్యోతినగర్ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మతి చెందినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ ఊడగమాకులపల్లి చెందిన రాజు (34) పీలేరులో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం ఉదయం రాజు తన ద్విచక్రవాహనంలో స్వగ్రామం నుండి పీలేరు వెళు తుండగా జ్యోతినగర్ వద్ద గుర్తుతెలియని వాహనం వెనుకవైపు ఢీకొని వెళ్లిపోవడంతో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఓ ప్రైవేటు వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మతి చెందాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- పుంగనూరు: కర్ణాటక నుండి మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా నిఘా వేసి పట్టుకున్నట్లు ఎస్ఈబి సీఐ సీతారామిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు నుండి ఇంటెలిజెన్స్ బందం సమాచారం ఇవ్వడంతో ఈదాడులు నిర్వహించినట్లు చెప్పారు. పలమనేరు నుండి రాయలపేట రోడ్డులోని శెట్టివారిపల్లి క్రాస్ వద్ద ఓ కారులో కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈదాడులలో గంగవరం మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన జి.మనోజ్, పెద్దపంజాణి మండలం రాయల్ పేటకు ఎం.లక్ష్మణ్, ఎం.హరీష్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి కర్ణాటక మద్యం, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. మరొక ముద్దాయి సంపల్లికి చెందిన కె.సద్దాం హుస్సేన్ పరారీలో ఉన్నాడని తెలిపారు. దాడిలో ఎస్సై పథ్వీరాజ్, జి.అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి యుపిఎస్ బహూకరణ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని బొమ్మయ్యపల్లి పంచాయతీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానంకు నల్లగాంపల్లి గ్రామానికి చెందిన గిరిధర్ కుటుంబ సభ్యులు యుపిఎస్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాత గిరిధర్ మాట్లాడుతూ ఆలయంకు యుపిఎస్‌ను ఆందిస్తున్నామని, దీన్ని సక్రమమైన పద్ధతిలో వినియోగించుకు కోవాలన్నారు. అనంతరం దాతలకు ఆలయాధికారులు అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశ్వీరాద మండపంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కష్ణప్ప, ఆలయకమిటీ సభ్యులు బుసా నాగరాజ, రామ్మూర్తి నాయుడు, సుబ్బానాయుడు, శంకరయ్య, మురళి, అర్చకులు మొగిలప్పస్వామి, మేనేజర్ మొగిలప్ప పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE FOR SPL MOBILE COURT, CHITTOOR
O.S.No. 504 of 2023
Between:
B.Parandamaiah, ...Plaintiff
And:
B.Chinnapapa & others ...Defendants
SUMMONS TO THE DEFENDANT No. 1 to 3
To: **D1 to D3**
1.B.Chinnappa, W/o B.Subramanyam, Aged about 55 years, House wife,
2)B.Vinayak,S/o B.Subramanyam, Aged about 35 years, cultivation
3)B.Vinodh,S/o B.Subramanyam, Aged about 32 years,Cultivation,
All are Hindus,
R/at Kasthurinayana Palle Village, Y.S.Gate Post, Irala Mandal, Chittoor District
Sir, Please take notice that above named plaintiff filed the above suit against you and others for declaration and for other reliefs and the above suit is posted for your appearance before the Hon'ble court on **21.09.2023**. Please be present on the said date before the Hon'ble court at about **10-30 A.M** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided exparte in your absence.
Sd/-K.SATHYA MOORTHY
Advocate,Chittoor
Place : Chittoor, Date: 22-08-2023

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE FOR SPL MOBILE COURT, CHITTOOR
I.A.No. 24 of 2023
O.S.No. 504 of 2023
Between:
B.Parandamaiah, ...Petitioner/Plaintiff
And:
B.Chinnapapa & others ...Respondents/Defendants
NOTICE TO THE RESPONDENTS No. 1 to 3
To: **R1 to R3**
1.B.Chinnappa, W/o B.Subramanyam, Aged about 55 years, House wife,
2)B.Vinayak,S/o B.Subramanyam, Aged about 35 years, cultivation
3)B.Vinodh,S/o B.Subramanyam, Aged about 32 years,Cultivation,
All are Hindus,
R/at Kasthurinayana Palle Village,Y.S.Gate Post, Irala Mandal, Chittoor District
Sir, Please take notice that above named petitioner filed the above I.A against you and others for in any way alienation or creating any sham and nominal documents in respect of the petition schedule properties in favour of any parties by way of temporary injunction and to gran an ad-interim temporary injuction and above I.A is posted for your apperance before the said court on **21.09.2023**. Please be present on the said date before the Hon'ble court at about **10-30 A.M** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided exparte in your absence.
Sd/-K.SATHYA MOORTHY
Advocate,Chittoor
Place : Chittoor, Date: 22-08-2023